## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:53 | మంగళవారం సెప్టెంబర్ 16 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# సంక్షేమం సాధికారతకు మార్గం





- హాస్టళ్లకు కొత్త లుక్
- యువతకు ఉద్యోగ మేళాలు
- శాశ్వత కుల ధ్రువపత్రాలు త్వరలో
- విద్యా రుణాలపై వడ్డీ భారం తగ్గింపు
- అన్ని వర్గాలకు అండగా ప్రభుత్వం
- ప్రాంతాల మధ్య అభివృద్ధి పోటీ
- తొలి రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

సంక్షేమం అంటే పేదలకు చేసే దానం కాదు, వారి అభివృద్ధికి సాధికారతకు మార్గమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అన్ని మార్గాలను వినియోగిస్తామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన తొలి రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్‌లు, సూపర్ సిక్స్ పథకాల అమలు, డ్వాక్రా, మెప్మా గ్రూపుల పనితీరు వంటి అంశాలపై సమీక్షించారు. సంక్షేమం-అభివృద్ధి రంగాలకు సమతూకంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలు అందరికీ చేరాయని, లబ్ధిదారులకు సాయం అందే విషయంలో కలెక్టర్లు లోటుపాట్లను సరిదిద్దాలని సూచించారు.

యువత ఉపాధి అవకాశాల కోసం మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు కల్పించామన్నారు. పోలీస్ విభాగంలో 6 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన యువతకు ఉద్యోగాలకై మార్గాలు వెతుకుతున్నామని చెప్పారు. జిల్లాల్లో జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఈవీ బస్సుల వినియోగం, కమర్షియల్ కాంప్లెక్సులు, కార్గో సర్వీసుల ద్వారా ఆదాయం పెంచే చర్యలు చేపడతామన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చవుతున్నాయని, అక్టోబరు 1న 3 లక్షల ఆటో డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున సాయం అందిస్తామని వెల్లడించారు.వడ్డెర్లకు రిజర్వేషన్లు, ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం, హజ్ యాత్రికులకు రూ.1 లక్ష సాయం, మసీదుల నిర్వహణకు నెలకు రూ.5 వేల ఇస్తామని తెలిపారు. దేవాలయ ట్రస్టుల్లో బ్రాహ్మణులకు చోటు కల్పించామని, వర్గ్రర్ల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. శాశ్వత కుల ధృవపత్రాలు త్వరలో జారీ అవుతాయని ప్రకటించారు.

పేజి 2లో ▶



## చొరబాటుదారులను దేశం నుంచి వెనక్కి పంపుతాం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'ను నమ్ముతాం
- జీఎస్‌టీ తగ్గింపుల కారణంగా వంటింటి ఖర్చులు తగ్గుతాయి
- ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు బిహార్ గుర్తింపును ప్రమాదంలో పడేస్తున్నాయి
- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి సమాధానం ఇస్తారు

దేశంలోని చొరబాటుదారులందరినీ తమ ప్రభుత్వం వెనక్కి పంపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్ పార్టీలు రెండూ బిహార్ గుర్తింపును ప్రమాదంలో పడేస్తున్నాయని విమర్శించారు. ఆర్జేడీ, కాంగ్రెస్ హయాంలో బిహార్ ఇబ్బందుల పాలైందని అన్నారు. పూర్ణియాలో సోమవారం పలు ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, బిహార్ అభివృద్ధిని చూసి కాంగ్రెస్, ఆర్జేడీ ఓర్వలేక అనవసరమైన అంశాలను లేవనెత్తుతున్నాయని ఎద్దేవా చేశారు.

2 లో

## ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు సఫలం

హైదరాబాద్: తెలంగాణలోని వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీపావళిలోగా రూ.1200 కోట్ల బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఫీజురియింబర్స్‌మెంట్ అంశంపై మంత్రులు భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులతో జరిపిన చర్చలు ముగిశాయి. చర్చలు సఫలం కావడంతో తరగతుల బంద్‌ను ఉపసంహరించుకున్నట్లు వృత్తి విద్యా కళాశాలల యాజమాన్యాలు ప్రకటించాయి. దీంతో మంగళవారం నుంచి తరగతులు యథాతథంగా కొనసాగనున్నాయి.

ఫీజురియింబర్స్‌మెంట్ రేషనలైజేషన్‌కు కమిటీ: భట్టి

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. “విద్యార్థుల భవిష్యత్తు తెలంగాణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశం. ఫీజు రియింబర్స్‌మెంట్ పథకం పేద, మధ్యతరగతి విద్యార్థులకు వరంలాంటిది.

2 లో



## మెగా డీఎస్సీలో బీసీ సత్తా



- సత్ఫలితాలిచ్చిన ఉచిత కోచింగ్
- 241 మంది టీచర్లుగా ఎంపిక
- సివిల్ సర్వీసెస్‌లోనూ విజయాలు
- ప్రభుత్వ ఉద్యోగాలే బీసీ లక్ష్యం
- స్కోచ్ అవార్డు సాధించిన బీసీ శిక్షణ

2 లో

## పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ

» ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు

» పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం

» అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్,సెప్టెంబరు15 :** వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు- అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు-, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి -టె-ండర్లను పిలవాలని సూచించారు.

2 లో..

## డిఎస్సీ తుది జాబితా విడుదల

- రాష్ట్ర చరిత్రలోనే అత్యంత పారదర్శక ఉపాధ్యాయ నియామకం
- 15,941 పోస్టుల భర్తీ, 49.9% మహిళలు, 50.1% పురుషులు
- ఎస్సీ సబ్ క్లాసిఫికేషన్, క్రీడాకారులకు 3% రిజర్వేషన్లు అమలు

2 లో



## సంక్షేమం,అభవృద్ధి ఆగిపోయిందన్న హరీష్



రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయాయని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బిల్లులు ఇవ్వట్లేదని ప్రైవేటు-ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బందు చేశారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆపేయడంతో కాలేజీలు బందు అయిపోయాయని హరీష్ రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు వల్ల చాలా సమస్యలు మొదలయ్యాయని విమర్శించారు.

## కర్నూలు జిల్లాలో దారుణం

### - కాంపౌండ్ వాల్ కూలి విద్యార్థి దుర్మరణం

కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కవ్వాడి వీధిలోని ఓ ప్రైవేటు-పాఠశాల గోడ కూలి విద్యార్థి మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. పాతబస్తీలోని కీర్తి ఇంగ్లీస్ మీడియం స్కూల్‌లో రాఖీబ్ (5) ఒకటో తరగతి చదువుతున్నాడు. సోమవారం నాడు అతను స్కూల్‌కు ఆలస్యంగా వచ్చాడు. రాఖీబ్‌తో పాటు-ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను టీచర్ క్లాస్ బయట కాంపౌండ్ వాల్‌వద్ద నిల్చోబెట్టారు. ఈ క్రమంలో శిథిలావస్థలో ఉన్న కాంపౌండ్ గోడ కూలి విద్యార్థులపై పడింది. ఈ ఘటనలో రాఖీబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. ప్రైవేటు స్కూల్ గోడకూలి విద్యార్థి మరణించడం పట్ల మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కర్నూలు జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రైవేటు స్కూళ్లలో భద్రతా ప్రమాణాల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి బాలుడి కుటుంబానికి న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.

## కొడంగల్‌లో సిఎం నివాసం ముట్టడికి యత్నం

వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన అంగన్వాడీ కార్యకర్తలు యత్నించారు. అయితే పోలీసులు అడ్డుకుని వీరిని అదుపులోకి తీసుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుంచి 300 మంది అంగన్వాడీ కార్యకర్తలు.. సీఎం నివాసం ముట్టడి కోసం కొడంగల్ వచ్చారు. స్థానిక బస్టాండ్‌లో నిరసన తెలిపారు. అనంతరం సుమారు 40 మంది సీఎం ఇంటి ముట్టడికి యత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

## మేధా పాఠశాల మూసివేత




### - సమాచారం తెలియక తల్లిదండ్రుల ఆందోళన

అల్ప్రాజోలం తయారీ కేసులో సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని మేధా పాఠశాలను అధికారులు ఆదివారం సీజ్ చేశారు. ఈ సమాచారం తెలియక సోమవారం విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు వచ్చారు. పాఠశాల సీజ్ అయినట్లు- కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. టీసీ ఇస్తే ఇతర పాఠశాలలో చేర్పించుకుంటామని తెలిపారు. పాఠశాలలో మత్తు పదార్థాలు తయారు చేయడం దారుణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని కోరారు. ఇప్పటికే పాఠశాలకు 70 శాతం ఫీజులు చెల్లించినట్లు- వెల్లడించారు. ప్రస్తుతం విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మలేల జయప్రకాశ్‌గౌడ్(39) హైదరాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి సాయికాలనీలో నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతంలో మేధా పేరుతో పాఠశాల నిర్వహిస్తున్నాడు. డబ్బు సంపాదించాలనే ఆశతో అల్ప్రాజోలం తయారీ దందాకు తెరలేపాడు. తయారీ ఫార్ములాను గురువారెడ్డి అనే వ్యక్తి ఇచ్చాడు. స్కూలు రెండో అంతస్తులోని రెండు గదుల్లో పరికరాల సాయంతో తయారుచేసి, మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలంలోని వివిధ ప్రాంతాల్లోని కల్లు దుకాణాలకు సరఫరా చేస్తున్నాడు. ఈ సమాచారం అందుకున్న ఈగల్ బృందం శనివారం ఆకస్మిక తనిఖీలు చేసింది. జయప్రకాశ్‌గౌడ్, అతడికి సహకరిస్తున్న బోయిన్‌పల్లికి చెందిన పెంటమోల్ ఉదయ్ సాయి(23), గౌ-టె- మురళి(23)లను అదుపులోకి తీసుకుంది. ఆదివారం అధికారులు పాఠశాలను సీజ్ చేశారు.

## ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల బంద్‌కు భాజపా మద్దతు: రామచందర్‌రావు



హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు చేపట్టిన బంద్‌కు మద్దతు తెలుపుతున్నామని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ప్రైవేటు కళాశాలలకు ఉందని చెప్పారు. విద్యావ్యవస్థను గత ప్రభుత్వం చెడగొట్టిందని ఆరోపించారు. ఈ ప్రభుత్వమైనా యాజమాన్యాలతో చర్చించి వారికి సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో

# మెగా డీఎస్సీలో బీసీ సత్తా

మొదటి పేజీ తరువాయి

**అమరావతి ప్రతినిధి, సెప్టెంబర్ 15 (సదా మీకోసం):**
బీసీ నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. పోటీ పరీక్షల కోసం బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్ అందించగా, ఆ శిక్షణతో బీసీ అభ్యర్థులు సత్తా చాటారు. తాజాగా నిర్వహించిన మెగా డీఎస్సీలో 241 మంది బీసీ అభ్యర్థులు టీచర్లుగా ఎంపిక కాగా, బ్యాంకు, పోలీసు సహా ఇతర ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ విజయం సాధించారు.
ఉచిత శిక్షణతో 6,470 మంది అభ్యర్థులు డీఎస్సీ సన్నద్ధతకు అవకాశం పొందగా, వారిలో 241 మంది ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు. కర్నూల్ నుంచి 36, అనకాపల్లి నుంచి 40, నెల్లూరు నుంచి 17, కృష్ణా నుంచి 10, విజయనగరం నుంచి 14, గుంటూరు, వెస్ట్ గోదావరి నుంచి 12 మంది చొప్పున, తిరుపతి నుంచి 13 మంది సహా పలు జిల్లాల బీసీ అభ్యర్థులు టీచర్లుగా ఎంపికయ్యారు.
మెగా డీఎస్సీతో పాటు సివిల్ సర్వీసెస్ కోచింగ్ ద్వారా కూడా బీసీ యువత లబ్ధి పొందింది. కేవలం అయిదు నెలల శిక్షణతో గ్రూప్-2 మెయిన్స్‌కు 12 మంది, ఆర్.ఆర్.బి లెవల్-1కు 10 మంది, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఆరుగురు అర్హత సాధించారు. లోకో పైలట్, ఎఫ్.ఆర్.వో, ఎస్.ఐ ప్రిలిమ్స్, గేట్ వంటి పరీక్షల్లోనూ బీసీ అభ్యర్థులు విజయాలు సాధించారు.
ప్రభుత్వ లక్ష్యం బీసీ యువత అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో నిలబడడమేనని మంత్రి సవిత తెలిపారు. ఈ దిశగా బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా ఉచిత కోచింగ్ కొనసాగుతుందని అన్నారు. డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణకు కేంద్ర ప్రభుత్వం ఏపీ బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు కూడా ప్రకటించింది.
రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ, "ప్రభుత్వ సంకల్పాన్ని బీసీ యువత నిజం చేస్తూ ఉపాధ్యాయులుగా, ఇతర ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. భవిష్యత్తులో మరింత మంది బీసీ అభ్యర్థులు ప్రభుత్వ రంగాల్లో అవకాశాలు పొందేలా చర్యలు కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు.

## చొరబాటుదారులను దేశం నుంచి వెనక్కి పంపుతాం

మొదటి పేజీ తరువాయి

అయితే, బిహార్ ప్రజలు, ముఖ్యంగా మహిళలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు గట్టి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.
'ఈ రోజు సీమాంచల్, ఈస్ట్రన్ ఇండియాలో డెమోగ్రాఫిక్ సంక్షోభం తలెత్తింది. బిహార్, బెంగాల్, అస్సాం, చాలా రాష్ట్రాలు తమ ఆడపిల్లలు, సోదరీమణుల భద్రతపై ఆందోళనగా ఉన్నాయి. అందుకోసమే ఎర్రకోట నుంచి నేను 'డెమోగ్రఫీ మిషన్'ను ప్రకటించాను. కానీ, ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్, ఆర్జేడీలు చొరబాటుదారులకు కొమ్ముకాస్తూ నిస్సిగ్గుగా నినాదాలు చేస్తున్నాయి. బయటి దేశాల నుంచి వచ్చిన చొరబాటుదారులను కాపాడేందుకు యాత్రలు తీస్తున్నాయని' మోదీ విమర్శించారు.
సొంత కుటుంబాల గురించి మాత్రమే ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఆలోచిస్తారని, తాము మాత్రం 'సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్'నే విశ్వసిస్తామని మోదీ చెప్పారు. జీఎస్‌టీ సంస్కరణలపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా గణనీయంగా తగ్గిన జీఎస్‌టీ సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ప్రజల పొదుపు పట్ల తనకున్న చిత్తశుద్ధి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. జీఎస్‌టీ తగ్గింపుల కారణంగా వంటింటి ఖర్చులు చాలా వరకు తగ్గుతాయని వివరించారు. టూత్‌పేస్ట్ నుంచి సబ్బులు, షాంపూలు, నెయ్యి, ఇతర ఆహార పదార్థాల ధరలు తగ్గుతాయని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు.

## డిఎస్సీ తుది జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నియామక ప్రక్రియను కేవలం 150 రోజుల్లో విజయవంతంగా పూర్తి చేసి, 15,941 మంది ఉపాధ్యాయుల తుది జాబితాను విడుదల చేసింది. ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద, అత్యంత పారదర్శక నియామక ప్రక్రియగా నిలిచిందని రాష్ట్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామ రాజుతో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 2024 జూన్ 13న జీఓ నెం. 27తో ఈ ప్రక్రియ మొదలైందని వివరించారు. ఎక్కువ మందికి అవకాశం కల్పించేందుకు 2024 అక్టోబర్‌లో టెట్ పరీక్షను రెండోసారి నిర్వహించినట్లు తెలిపారు. సుమారు వందకు పైగా కేసులు ఉన్నప్పటికీ, ఏ ఆటంకం లేకుండా ఈ ప్రక్రియను పూర్తి చేశామని, డ్రాఫ్ట్ కీపై వచ్చిన 1.40 లక్షల అభ్యంతరాలను సమర్థంగా పరిష్కరించామని చెప్పారు.
జి.ఓ. నెం. 77 ప్రకారం వర్టికల్, మొదటిసారిగా హారిజాంటల్ రిజర్వేషన్లను అమలు చేశామన్నారు. జి.ఓ. నెం. 46 ప్రకారం మొదటిసారిగా రాష్ట్రంలో ఎస్సీ సబ్ క్లాసిఫికేషన్ ప్రవేశపెట్టగా, జి.ఓ. నెం. 47 ప్రకారం క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు తెలిపారు. ఈ నియామకాలు ప్రభుత్వ, పంచాయతీరాజ్, మునిసిపల్, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బ్యాక్వార్డ్ క్లాసెస్ వెల్ఫేర్ పాఠశాలలకు విస్తరించాయని తెలిపారు.
ఏప్రిల్ 20, మే 15, 2025 మధ్య 3,36,300 మంది అభ్యర్థుల నుంచి 5,77,675 దరఖాస్తులు వచ్చాయని, 87 శాతం మందికి మొదటి ప్రాధాన్యతా పరీక్షా కేంద్రాన్నే కేటాయించామని కోన శశిధర్ చెప్పారు. జూన్ 6 నుంచి జులై 2, 2025 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించి, జులై 5న ప్రాథమిక కీ విడుదల చేశామన్నారు. 9 కేటగిరీలకు నార్మలైజేషన్ పద్ధతిని అమలు చేశామని, టెట్ స్కోర్‌కు 20 శాతం, డీఎస్సీ స్కోర్‌కు 80 శాతం వెయిటేజ్‌తో మెరిట్ జాబితాలను రూపొందించామని వివరించారు.
సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఆగస్టు 28, సెప్టెంబర్ 13, 2025 మధ్య ఏడు రౌండ్లలో జరిగింది. వికలాంగుల వైద్య వెరిఫికేషన్ ప్రత్యేక బృందాలతో నిర్వహించామన్నారు. కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేసి, అభ్యర్థుల సౌకర్యార్థం రాష్ట్ర స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు.
సూక్ష్మ వెరిఫికేషన్ తర్వాత 15,941 మంది అభ్యర్థులతో తుది జాబితాలు రూపొందించామన్నారు. అర్హులైన అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో మిగిలిన 406 ఖాళీలను తదుపరి డీఎస్సీ నోటిఫికేషన్‌లో భర్తీ చేస్తామని తెలిపారు. తుది జాబితాలు జిల్లా విద్యా కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్లు, అధికారిక వెబ్‌సైట్ %షషష.ఖజూఎంఎ.ఖజూాఎటంం.ఙఅ%లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎంపికైన వారిలో 7,955 మంది మహిళలు, 7,986 మంది పురుషులు ఉన్నారని, దాదాపు 50 శాతం మహిళలకు ప్రాతినిధ్యం లభించడం శుభపరిణామమని తెలిపారు. ఈ జాబితాకు వెయిటింగ్ లిస్ట్, సెకండ్ లిస్ట్ ఉండదని ఆయన స్పష్టం చేశారు.

# సంక్షేమం సాధికారతకు మార్గం



మొదటి పేజీ తరువాయి

విద్యార్థుల కోసం హాస్టళ్ల పునరుద్ధరణకు నిధులు ఇస్తామని, కలెక్టర్లు వ్యక్తిగతంగా పర్యటించాలని ఆదేశించారు. ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థల్లో సీట్లు సాధించేలా విద్యార్థులకు సహకరించాలన్నారు. యూనివర్సల్ హెల్త్ సర్వీసుల కింద రూ.2.5 లక్షల బీమా అందిస్తామని, జన ఔషధి ద్వారా మందులు చౌకగా అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు.
ఉత్తరాంధ్ర, రాయలసీమ, శ్రీసిటీ, తిరుపతి వంటి ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తున్నాయని, పోర్టులు, ఎయిర్ పోర్టులు వేగంగా పూర్తి చేస్తామని వివరించారు. సీ-వీడ్ కల్చర్‌ను ప్రోత్సహించేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామన్నారు.
అన్ని వర్గాల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్తు, ప్రాంతాల అభివృద్ధి కోసం సమగ్ర కార్యాచరణ కొనసాగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# ఓట్లు చోరీ ఆరోపణలు



- ఏపీసీసీ సంతకాల సేకరణ, నేటి నుంచి అక్టోబర్ 15 వరకు
- ఎన్నికల నిర్వహణపై ఎలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, దృష్టి లేదనీ ఆరోపణ
- సీబీఐ, ఈడీ, ఇంకమ్ ట్యాక్స్, ఆర్‌బీఐ, స్టాక్ ఎక్స్ఛేంజ్ పని విధానంపై మండిపాటు
- రాహుల్ గాంధీ వెల్లడింపుల ఆధారాలు, దేశ వ్యాప్తంగా పోరాట పిలుపు

ఏపీసీసీ నేటి నుంచి అక్టోబర్ 15 వరకు ఓట్ చోరీపై సంతకాల సేకరణ ప్రారంభించింది, సంతకాల ఉద్యమానికి రాష్ట్ర ప్రజానీకం పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి కోరారు. దేశ ప్రజల ఓటు హక్కు రక్షణ కోసం పోరాటం అవసరమైందని, రాజ్యాంగం ప్రజలకు ఓటు హక్కు ఇచ్చిందని షర్మిలా రెడ్డి చెప్పారు.
ఎలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదన ఉన్నప్పటికీ, సంఘం ప్రస్తుత ప్రభుత్వం చేతిలో బంధి పడ్డిందనీ, ఎన్నికల వ్యవస్థలు బీజేపీ కోసమే పనిచేస్తున్నాయని వ్యాఖ్యానించారు. సీబీఐ, ఈడీ, ఇంకమ్ ట్యాక్స్, ఆర్‌బీఐ, స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి సంస్థలు బీజేపీ ప్రయోజనాలకు పనిచేస్తున్నట్లు ఆరోపించారు. రాఖుల్ గాంధీ వెల్లడించిన విషయాలను ఆధారంగా తీసుకుంటూ, కర్ణాటక మహాదేవపుర నియోజకవర్గాన్ని శాంపిల్ గా చూపించి ఒక లక్ష దొంగ ఓట్లను నమోదు చేసినట్లు, దొంగ ఫోటోలు, పేర్లు, అడ్రస్ లు ఉన్నట్లు తెలిపారు. మరికొన్ని చోట్ల ఎన్నికల సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య 60 లక్షలకు పైగా కొత్త ఓట్లు నమోదు అయ్యాయని, సిసిటివి ఫుటేజ్ లేమి, ఎలెక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఏ ఆధారమూ లేమని ప్రశ్నించారు.
ఐదేళ్లలో కాకుండా ఎన్నికలకు 5 నెలల ముందు కోటికి పైగా కొత్త ఓట్లు నమోదు చేయబడిన సంఘటనను అన్యాయమేనా అని పేర్కొన్నారు. ఓట్లను తొలగించడం, బీజేపీకి అనుకూలంగా దొంగ ఓట్లను నమోదు చేయడం వంటి చర్యలపై నిరసనం వ్యక్తపరిచారు. ఐదు నెలల గడువు లో కొత్తంగా నమోదైన ఓట్లను ఎవరు, ఎవరే పెట్టారో సుదీర్ఘ విచారణతో బయటపెట్టాలని ఇదే ఆవశ్యకత అని అభిప్రాయపడ్డారు.
రాష్ట్రంలో, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై దేశవ్యాప్తంగా పోరాటం చేయనుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కాపాడేందుకు ప్రజల మద్దతు, సంతకాలు అవసరమని, అందరం కలిసి ఈ ఉద్యమంలో పాల్గొనేలా ప్రజలకు మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ సంతకాలకు ఆమె పిలుపునిచ్చారు.

## ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు సఫలం

మొదటి పేజీ తరువాయి

గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని ఛిన్నాభిన్నం చేసింది. పదేళ్ల పాటు ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులను పెండిగ్‌లో పెట్టి భారంగా మార్చింది. వారు విధ్వంసం చేసిన అంశాలను మేం క్రమక్రమంగా సరిదిద్దుతున్నాం. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఫీజురియింబర్స్‌మెంట్ సమస్యను కూడా పరిష్కరిస్తాం. ఈ పథకానికి సంబంధించి కళాశాలల వద్ద రూ.600 కోట్ల విలువైన టోకెన్లు ఉన్నాయి. ఇప్పటికే టోకెన్లు ఇచ్చిన రూ.600 కోట్ల నిధులు ఈ వారంలోనే విడుదల చేస్తామని హామీ ఇచ్చాం. ఫీజు రియింబర్స్‌మెంట్ రేషనలైజేషన్ కోసం ఒక కమిటీ వేయాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తి మేరకు కళాశాలల బంద్‌ను విరమించుకున్నట్లు యాజమాన్యాలు చెప్పాయి. బంద్ విరమణకు ముందుకొచ్చిన యాజమాన్యాలకు ధన్యవాదాలు" అని తెలిపారు.

# పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం ఆగదు..

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**
శంకర్ పల్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ధర్నా... వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలి. పెన్షన్ దారులను మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి. మాసాయిపేట యాదగిరి మాదిగ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్పల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బండ్లగూడెం శ్రీనివాస్ శంకర్ పల్లి సెప్టెంబర్ 15(ప్రజాక్షేత్రం):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/- మరియు చేయుత పెన్షన్ దారులకు 4000/- వెంటనే పెన్షన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ



వికలాంగులకు మరియు వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, బీడీ, గీత కార్మికులకు మరియు కండరాల క్షీణత 15000/- పెన్షన్ పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 4000 /-నుండి 6000/-మరియు చేయూత పెన్షన్ దారులకు 2000/- నుండి 4000 /- ఇస్తానని ఎన్నికలో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటివరకు వారికి పెన్షన్ పెంచలేదని విమర్శించారు. పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగ సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్) మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)ఆధ్వర్యంలో శంకర్ పల్లి మండలం ఎమ్మార్వో కార్యాలయం ముందు పెన్షన్ దారులతో మహాధర్న నిర్వహించడం జరిగింది. మండలం తహసీల్దార్ సురేందర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెన్షన్ పెంచాలని అనేక రకాలుగా పోరాటం చేస్తూనే ఉన్నాము. పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని తహసిల్దార్ కు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన్వాడ గ్రామ అధ్యక్షులు లింగం సాయి మాదిగ, సీనియర్ నాయకుడు లక్ష్మయ్య, సిపిఎం జంగయ్య, యాదయ్య మాదిగ, జగదీష్, శివ కుమార్, సుజాత, లక్ష్మి, పద్మ, అబిబ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు. కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ శంకర్ పల్లి మండల అధ్యక్షులు

# సీనియర్ జర్నలిస్టు నారాయణను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15 మెట్ పల్లి:**



కోరుట్ల సూర్య రిపోర్టర్ సీనియర్ జర్నలిస్ట్ గోరుమంతల నారాయణను. సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన టియూ డబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ. కోరుట్ల సూర్య రిపోర్టర్ గోరుమంతల నారాయణ గత రెండు నెలల క్రితం అనారోగ్యానికి గురికాగా ఆయనకు డాక్టర్ లు సర్జరీ చేసి ఒక కాలు తొలగించారన్నారు. విషయం తెలుసుకున్న మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులం ఆయన కలసి ఆయనకు జరిగిన సర్జరీ గురించి తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందించమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతోపాటు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారు దాసం కిషన్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాష, ఆగ సురేష్, కుర్ర రాజేందర్, మహేందర్ తదితరులు న్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అనిల్ కుమార్ రెడ్డి అభివృద్ధిపై డెవలప్మెంట్ అధికారులతో సమావేశం..

- భువనగిరి అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతా...
- చౌరస్తాలు సుందరీకరుణ చేస్తా కుంభ..
- మీడియా సమావేశంలో

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి నియోజవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి , మున్సిపల్ కమీషనర్ , నేషనల్ హైవే డిఇ, ఏఇ, లు అధికారులు పాల్గోన్నారు.. జగదేవ్ పూర్ రోడ్డుపై జరుగుతున్న ప్రమాధాలపై గత వారం రోజుల





క్రితం అధికారులతో మాట్లాడి ఆ రోడ్డుపై ఒక నివేదిక ఇయ్యాలని ఎమ్మెల్యే కోరారు. ఆ నివేదిక ఎమ్మెల్యే గారికి ఈ రోజు అధికారులు ఇవ్వడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి నుంచి గజ్వేల్ వెళ్లే జాతీయ రహదారి 70 కిలోమీటర్లు వరకు రోడ్డు మరమ్మత్తు పనులకు 7 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. పట్టణంలోని జగదేవ్ పూర్ బ్రిడ్జి మరమ్మతులకు 76 లక్షల రూపాయల మంజూరు అయ్యాయి త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలియజేసారు. పట్టణంలో అన్ని చౌరస్థాల సుందరీకరంగా తీర్చిదిద్దుతాం. భువనగిరి పుర ప్రముఖులు వివిధ పార్టీ నాయకులతో సమావేశమై ప్రతి ఒక్క సమస్యపై చర్చించి భువనగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ,పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ బర్రె జాంగిర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, గుర్రాల శ్రీనివాస్ జంగయ్య పెంట ప్రవీణ్, సోమయ్య, బిసుకుంట్ల సత్యనారాయణ మజార్, బీఎస్పీ బటురామ చంద్రయ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు ఆత్మహత్య

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం, సెప్టెంబర్ 16:**



వెంకటాపురం మండలంలోని నేలారిపేట గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కడుపునొప్పితో బాధపడుతున్న సంగం సమ్మక్క (60) బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గత రెండు నెలలుగా సమ్మక్క తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండేది. వైద్యుల వద్ద చికిత్స చేయించుకున్నప్పటికీ నొప్పి తగ్గకపోవడంతో వృద్ధాప్యంలో తన కుటుంబానికి భారం అవుతున్నాననే ఆవేదనలో ఉండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం రాత్రి మళ్లీ నొప్పి ఎక్కువ కావడంతో తట్టుకోలేక బావిలో దూకింది. సోమవారం ఉదయం సమ్మక్క కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికారు. బావి వద్ద చెప్పులు, కర్ర కనిపించడంతో అనుమానం వచ్చి చూసి మృతదేహాన్ని గుర్తించారు. మృతురాలి కుమారుడు బుచ్చన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అర్హులైన పేదలందరికీ రెండు పడకల ఇల్లు కేటాయించండి

**జనసముద్రం న్యూస్ మేడ్చల్ 15 సెప్టెంబర్**



అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం డబల్ బెడ్రూంలో పంపిణీలో అనేక మంది పేదలకు ఇప్పటి వరకు ఇల్లు రాలేదని, ఉన్నవారికే ఇల్లు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్నా అర్హులైనవారికి ఇల్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం కీసర మండల నాయకులు బంగారు నర్సింగరావు , సామాజిక కార్యకర్త మహమ్మద్ అబ్దుల్ ఖాదీర్ ఇల్లు లేని ఫేదలు పెద్ద స%శీ%ఖ్యాలో పాల్గొన్నారు.

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి వేడుకలు

**జన సముద్రం న్యూస్, హుజురాబాద్ సెప్టెంబర్ 15**
హుజురాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం రోజు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భం,జాతీయ ఇంజనీర్ దినోత్సవం సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి.మొదటగా ప్రిన్సిపాల్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించి ,ప్రాముఖ్యతను వివరించారు. అద్భుతాలు సృష్టించాలన్నా, సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం ముందుకు రావాలి అన్నా ఇంజనీర్ల ప్రాముఖ్యత వెలకట్టలేనిది... ఈ నేపథ్యంలో మన దేశానికి చెందిన విశ్వేశ్వరయ్య పూర్వకాలంలో గీసిన



నక్షలు,పెద్ద పెద్ద ప్రాజెక్టులకు ఇచ్చిన సూచనలు ఇప్పటికీ చరిత్రలో ఉన్నాయి...ఇలాంటి ఇంజనీర్లను తయారు చేసి సమాజానికి అందించే కోర్సులు మన హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండడం చాలా గర్వకారణం అని ప్రసంగించారు.అంతేకాకుండా నవతర ఇంజనీర్లను తయారు చేస్తున్న కళాశాల అధ్యాపకులు వాసుదేవా రావు,విజేందర్ రెడ్డి,మురళీ మోహన్, రమణ ను శాలువా, పూలగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకులు వాసుదేవరావు మాట్లాడుతూ మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ స్థాయి నుండే ఇంజనీర్ తరగతులు ఉచితంగా బోధిస్తున్నాం.అంతేకాకుండా మన కళాశాల నుండి వృత్తి విద్యా తరగతులు ఉత్తీర్ణులై ప్రస్తుతం మంచి మంచి స్థాయిలో ఉన్నారు కావున మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఆసరా మేమున్నాం అని ముక్తకంఠంతో విద్యార్థులనుదేశించి ప్రసంగించారు.ఇట్టి కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు ప్రసాద్, సుగుణ, తులసీదాసు,రాజశేఖర్,మల్లారెడ్డి,జ్యోతి,శైలజ,రా జమణి,కళాశాల సిబ్బంది,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# చెరువును తలపిస్తున్న అయ్యప్ప కాలనీ రహదారి

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా కేశవపట్నం సెప్టెంబర్ 15**



శంకరపట్నం మండలం వంకాయ గూడెంలో ని కరీంనగర్ వరంగల్ రహదారి సమీపంలోని అయ్యప్ప కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చినుకు పడితే చాలు కాలనీలోని రహదారంతా చెరువుగా మారిపోతోంది. మాధవ సాయి గార్డెన్, అయ్యప్ప గుడి ప్రధాన రహదారిగా ఉండటంతో భక్తులు, శుభకార్యాలకు వచ్చే ప్రజలు బురద నీటిలోంచే నడవాల్సి వస్తోంది. దీనికి తోడు వీధి దీపాలు సక్రమంగా వెలగకపోవడంతో రాత్రివేళల్లో విషసర్పాలు రోడ్లపైకి రావడం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. భక్తులు, కాలనీవాసులు చీకట్లో బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు.కాలనీవాసులు పలుమార్లు గ్రామపంచాయితీ అధికారులకు మొర పెట్టుకున్నప్పటికీ స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "చిన్న చినుకే పడితే చెరువుగా మారే రహదారి, పెద్ద వర్షాలు పడితే పరిస్థితి ఎలా ఉంటుందో? , వెలగని వీధిదీపాలతో సర్పాల భయం%శీ% ఇలా ప్రజలు ఎంతకాలం భరించాలి?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల భద్రతకు ముప్పుగా మారిన ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు

# చేవెళ్ళ మండలం తాసిల్దార్ కార్యాలయం

- పెన్షన్లు పెంచేవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆగదు..
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ
- చేవెళ్ళ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**
ఈరోజు ఎమ్మార్పీస్ చేవెళ్ళ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 6వేలకి, చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు 4వేలకి, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేవెళ్ల మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివ శంకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పింఛన్ల పెంపు హామీ



ఇచ్చి మర్చిపోయింది ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని పిలుపునిచ్చారు, ప్రభుత్వం పెన్షన్లు పెంచడంలో నిర్లక్ష్యం చేస్తే, ప్రభుత్వం పై పోరాటం ఉధృతం చేస్తామన్నారు. అక్టోబర్ 11న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే చేయూత పెన్షన్ దారుల మరియు వికలాంగుల పెన్షన్ దారుల మహా గర్జన కార్యక్రమం లక్షలాది మందితో మహా గర్జన కార్యక్రమం నిర్వహించేలోపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పెన్షన్ పెంచే కార్యక్రమం తీసుకోకపోతే రానున్న పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సి వస్తుందని గుర్తు చేస్తూ.... లేనిపక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పెన్షనరుల సత్తా ఏంటో చూపించాల్సిన అవసరం వస్తుందని డిమాండ్ లతో వినతి పత్రం అందజేశారు.

# గ్రామస్తులను భయాందోళనకు గురిచేసిన కొండచిలువ

**జనసముద్రం న్యూస్, హుజురాబాద్ సెప్టెంబర్ 15**



హుజురాబాద్ మండలం రాజపల్లె గ్రామ శివారులో కొండచిలువ రావడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.హుజురాబాద్ జమ్మికుంట ప్రధాన రహదారిపై సోమవారం ఆరడుగుల పొడవు ఉన్న కొండచిలువ కనిపించింది. అటుగా వెళుతున్న గ్రామస్తులు దాన్ని గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు .అనంతరం గ్రామస్తులు కొండచిలువను పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని అభినందించారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు

● జిల్లా కలెక్టర్ కె. హైమావతి

జన సముద్రం న్యూస్, కోహెడ ,సెప్టెంబర్ 15:

(కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లాలో గడిచిన రెండు, మూడు రోజుల నుండి అధికంగా వర్షాలు కురిసినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు.డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడిచిన రెండు మూడు రోజులు జిల్లాలో కురిసిన అధికంగా వర్షాల కారణంగా నేల చిత్తడిగా మారి, నీరు నిలవఉండడం ద్వారా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాపించేసే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించేలా మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు



అదేవిధంగా జిల్లాలో గల అన్ని మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వస్థ్ నారి స్వశక్తి అభియాన్ కార్యక్రమాన్ని సంక్షేమ శాఖ, డిఆర్డిఓ,విద్య తదితర శాఖల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహించి అన్ని వయసుల బాలికలు మరియు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి సాధారణ వైద్య సేవలతో పాటు ప్రత్యేక వ్యాధి నిపుణులచే వైద్య సేవలు అందించేలా ప్రణాళిక బద్దంగా చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధన్ రాజ్ ను ఆదేశించారు.స్వచ్ఛతాహి సేవా 2025 కార్యక్రమం ద్వారా ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ప్రజల సహకారంతో శ్రమదానం, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, వ్యర్థాలు తొలగింపు, పర్యావరణహితమైన పండుగల నిర్వహణకు ప్రణాళిక బద్దంగా చర్యలు చేపట్టాలని డిఆర్డిఓ జయదేవ్ ఆర్య ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య తో కలిసి స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమ పోస్టర్ ను రిలీజ్ చేశారు. అలాగే ఈ నెల 16 వ తేదీ మంగళవారం నాడు రాష్ట్ర ఆర్టిఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్టిఐ కమిషన్ సభ్యులు ఐఓఓసి సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4:00 గంటల వరకు ఆర్.టి.ఐ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులతో ఆర్టిఐ చట్టం పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తారని, తదనంతరం 4 గంటల నుండి 6 గంటల వరకు కలెక్టరేట్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వివిధ గదులలో ఆర్టిఐ పెండింగ్ కేసులపై హియరింగ్ నిర్వహిస్తారని సంబంధిత సమాచారంతో పిఐఓ లు ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు గోల్డ్ మెడల్స్ సాధించి సత్తా చాటిన జాగృతి విద్యార్థులు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:




భోనగిరి పట్టణంలోని స్థానిక జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు ఎం కం, బి బి ఏ ,బి కం గ్రూపులలో 4 గోల్డ్ మెడల్స్ సాధించి సత్తా చాటారు. ఈరోజు మహాత్మా గాంధీ యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవం యూనివర్సిటీ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ విష్ణుదేవ్ వర్మ ,గవర్నర్ తెలంగాణ మరియు ప్రొఫెసర్ బి ఎస్ మూర్తి,డైరెక్టర్ ఐఐటి హైదరాబాద్ హాజరయ్యారు. స్నాతకోత్సవంలో భాగంగా యూనివర్సిటీ టాపర్స్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం గోల్డ్ మెడల్స్ అందిస్తారు. ఇందుకుగాను జాగృతి కళాశాల నలుగురు విద్యార్థి నులు %డీ%.హారిక ,ఎంకాం %ఖ%. భవాని వి బి ఎ సి ఎ, .రమ్యశ్రీ ( బిబిఏ ) , . యామిని ( బీకాం సీఏ) లు యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బొజ్జ సూర్యనారాయణ రెడ్డి గారు పాల్గొని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానం

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15



పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో పలువురు ఇంజనీర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం విద్యుత్ డిఈ శ్రీధర్ శెట్టి, ఏడిఈ శంకరయ్య, ఏఈలు శ్రీనివాస్, మేఘనాథ్, జానకిరామ్, వెంకటేష్, వసంత, అంకిత, రమణి తదితరులను లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుల్లపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో ఎన్నో అద్భుతమైన నిర్మాణాలకు బీజం వేసిన గొప్ప వ్యక్తులు ఇంజనీర్లు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పోల రాజేందర్, జూలూరు సత్యం, పూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ

జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 15:

( కోహెడ ప్రసాదరావు) గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సర్వీస్ లోని అయితే ఐ పి ఆర్ ఆర్ ఎస్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సోమవారం లేఖ రాశారు. సెమీ అర్బన్ గ్రామీణ ప్రాంతాల ప్రజల సౌలభ్యం కోసం ఎంపిక చేసిన పోస్టాఫీసులు రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్లుగా పనిచేస్తున్నాయని, భారతీయ రైల్వేలు పోస్టల్ శాఖతో సమన్వయంతో ప్రవేశపెట్టిన ఇండియన్ పోస్టల్ రైల్వే రిజర్వేషన్ సిస్టమ్ ( ఐ పి ఆర్ ఆర్ ఎస్) అనే సదుపాయాన్ని తమ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. సిద్దిపేట జిల్లా



హుస్నాబాద్ సబ్-పోస్టాఫీసులో గతంలో పనిచేస్తున్న ఐపిఆర్ ఆర్ఎస్ సౌకర్యాన్ని పోస్టల్ శాఖ మూసివేసిందని ఆయన అందులోపేర్కొన్నారు. దీని వలన సమీపంలోని పోస్టాఫీసులో రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి ఈ సదుపాయాన్ని ఆశ్రయించిన రైతులు, కార్మికులు, విద్యార్థులు మరియు సీనియర్ సిటిజన్లకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది..రైల్వే టికెట్ బుకింగ్ కోసం సరసమైన, పారదర్శకమైన మరియు సులభంగా అందుబాటులో ఉండే హుస్నాబాద్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలని కోరుతున్నారు.. నిజమైన ప్రజా అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ సమస్యను కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ , పోస్టల్ శాఖలోని సంబంధిత అధికారులతో చర్చించి, స్థానిక ప్రజల ప్రయోజనం కోసం హుస్నాబాద్ సబ్-పోస్టాఫీసులోని ఐ పి ఆర్ ఆర్ ఎస్ కేంద్రాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆ లేఖలో స్పష్టం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత

● జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జనసముద్రం న్యూస్, కరీంనగర్, సెప్టెంబర్ 15



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వేగవంతంగా పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానంతరం జిల్లా అధికారులతో పలు అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2021 ఫిబ్రవరి నుండి 27 వేల 580 దరఖాస్తులు రాగా 1810 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అన్నారు. కోర్టు కేసుల వంటి కారణాలతో పరిష్కరించలేని ఇలాంటి దరఖాస్తులపై అర్జీదారుకు సమాచారం ఇస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. వివిధ విభాగాల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై సమీక్షించారు. ఎక్కువ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీ శాఖ అధికారులు ఈ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులను ఆన్లైన్ లో విధిగా నమోదు చేయాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో రమేష్ బాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ కార్మికుల రెండు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలి.

● లేదంటే సెప్టెంబర్ 24 నుండి నిరవధిక సమ్మెలోకి పోతాము

● బండారి శేఖర్ డిమాండ్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 15

ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల 2 నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలన్ని ప్రభుత్వ హాస్పిటల్ నుండి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ



ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు ప్లంబర్ కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ హాస్పిటల్లో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని, వారధి ద్వారా నేరుగా కలెక్టర్ గారు చొరవ తీసుకొని జీవో నెం. 40 ప్రకారం రూ. 15,000/- ల నుండి 22వేల వరకు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, రాబోయే కొత్త టెండర్ లో యధావిధిగా కార్మికులను కొనసాగించగలరని ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ %ఊ% ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బండారి శేఖర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్స్ వర్కర్స్ %ఊ% ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, ప్రధానకార్యదర్శి పి. కళావతి, రాజు,రేక, శంకర్, శారదా, రాకేష్ దాదాపు 100 మంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా

జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ సెప్టెంబర్ 15



మండలంలోని బోటూరు ఉన్నత పాఠశాలలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా నిర్వహించారు . ఈ మేళాలో మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారు తయారుచేసిన మెటీరియల్ ను ప్రదర్శించారు. ఈ మెటీరియల్ ద్వారా పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి మెరుగుపరచడానికి ఎంతో దోహదపడుతుందని మండల విద్యాధికారి శ్రీ భూపతి శ్రీనివాస్ తెలిపారు . ఇట్టి కార్యక్రమానికి జడ్జీలుగా ఆంజనేయులు . ప్రేమలత వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శోభారాణి,సమ్మిరెడ్డి ఉపాధ్యాయులు శ్రీరామ్ చక్రధర్,వత్యం శ్రీనివాస్, తాళ్ల తిరుపతి,గోపాల్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి, అల్లి శ్రీనివాస్, మమత, నసీం సుల్తానా, శ్రీలలిత, మేఘన, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హామీ ప్రకారం పెన్షన్ అందించాలని వికలాంగులు పోరాటం

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 16

వికలాంగులకు, పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ అందించాలి అని వీహెచ్ పి ఎస్,ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, వీహెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు లక్ష్మణ్ మాదిగ,రామచందర్ మాదిగ, మనోహర్,వినయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన సంఘ నాయకులు పెన్షన్ పెంచి అందించాలని నినాదాలు చేశారు.తర్వాత తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పెన్షన్ దారులకు 2వేల నుండి




4వేలు పెన్షన్లు అందిస్తామని వికలాంగులకు 4 వేలనుండి 6వేల రూపాయల పెన్షన్ అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోతున్నా ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి దారుణమని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటంతో గతంలో ఇంత పెన్షన్ సాధించుకున్నామని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన నాయకుడు మందకృష్ణ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ అందించాలని లేదంటే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని . తిప్పారపు లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ... ఎన్ వినయ్ వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హెచ్చరించారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడించిన వికలాంగులు

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15 ఎల్లారెడ్డిపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ మాదిగ కానాపురం లక్ష్మణ్ గారు కాంగ్రెస్ ప్రభుత్వం ని వితంతు మహిళలకు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్షన్ వికలాంగులకు 6000 పెంచాలి వృద్ధుల ఇతర పెన్షన్ దారులకు 4000రూ పెన్షన్ పెంచాలి ఇప్పటికీ నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలి ఇచ్చిన హామీలు నెరవేర్చమని చెప్పారు వారికి ఆంధ్ర ప్రదేశ్ వలె ప్రతి నెలకు 15000 పింఛన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు ఎల్లారెడ్డిపేట మండలం తాసిల్దార్ గారికి 200 మందితో కలిసి వినతి పత్రం అందజేశారు వికలాంగుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కానాపురం లక్ష్మణ్ మాదిగ అధ్యక్షులు



అందే సామెల్ జిల్లా నాయకులు మరియు పాముల గోపి కన్వీనర్ రామస్వామి బందారపు మల్లారెడ్డి పకీరాల నారాయణ అందే చంద్రయ్య నరసయ్య అందే పోచయ్య లక్ష్మి లింగారెడ్డి మేకల శ్రేయ దేవయ్య రాగుల సాదు బాల్ కంది పాల్గొన్నారు

# కంటి చూపు ఎంతో ముఖ్యం

- జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సరిత జయపాల్ రెడ్డి




**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 15**

కరీంనగర్ జిల్లా, హుజురాబాద్ మండలం, చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 250 మందికి పైగా ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరానికి హైదరాబాద్‌లోని శంకర ఐ హాస్పిటల్ వైద్య నిపుణులు సహకారం అందించారు. ఈ సందర్భంగా, జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, మానవ శరీరంలో కళ్లు అత్యంత విలువైన భాగాలని, వాటి విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చూపు మందగిస్తే ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు కంటి సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలని ఆమె ప్రజలకు హితవు పలికారు. ఈ శిబిరంలో కంటి శుక్లాలు ఉన్నవారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు హైదరాబాద్ శంకర ఐ హాస్పిటల్‌కు తరలిస్తామని ఆమె తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గతంలో తమ ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్న వారు ఇప్పుడు సంతోషంగా ఉన్నారని, వారు చెల్పూర్ గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారని సరిత వివరించారు. కంటి సమస్యలు ఉన్నవారికి వైద్యులు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కంటి పరీక్షలు చేయించుకున్న ప్రజలు జయన్న ఫౌండేషన్ మరియు శంకర ఐ హాస్పిటల్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం పట్ల గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని జయన్న ఫౌండేషన్ ప్రకటించింది.

## గంట చక్రపాణి కి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ..



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ సెప్టెంబర్ 15**

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి సోదరుడు ఘంటా అశోక్ సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా, సోమవారం కరీంనగర్ విద్యారణ్యపురి లో వారి నివాసానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘంటా అశోక్ సత్యనారాయణ చిత్రపటం వద్ద రాజేందర్రావు నివాళులర్పించారు. అనంతరం ఘంటా చక్రపాణి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ సత్యనారాయణ మృతిపై గంట చక్రపాణినీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజేంద్ర రావు వెంట మాజీ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పి జె ఆర్ నగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 16**

కూకట్పల్లి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి కాలనీలోని పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీ లో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. కాలనీ వాసులు కోరిన విధంగా వీధి దీపాలు, కొంతమేర మిగిలిఉన్న సీసీ రోడ్లు త్వరలో నిర్మిస్తామని అన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, సిహెచ్ భాస్కర్, అగ్రవాసు, మహేష్, బషీర్, ఖలీమ్, సుధాకర్, వెంకట్, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి, ధర్నా

- పెన్షన్ల పెంపు పై తహసిల్దార్ కు వినతి పత్రం



**జన సముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్: (15 కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద దివ్యాంగుల ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మంద మల్లేశం, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు చిట్యాల సంపత్ ఆధ్వర్యంలో తాసిల్దారు కార్యాలయం ముట్టడి మహాధర్నా దిగ్బంధనం చేపట్టారు. వికలాంగులకు, వృద్ధులకు ,వితంతువులకు చేయూ త ఆసరా పింఛన్లు చేనేత గీత ఒంటరి మహిళలు పింఛన్ దా రులందరికీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని నినాదాలు చేశారు. వికలాంగులకు 4 వేలనుండి 6 వేల రూపాయలు అలాగే వృద్ధులు,వితంతువుల పెన్షన్లను 2 వేల నుండి 4 వేల ఇతర పించిందారులకు సైతం పెంచుతామని హామీ ఇచ్చారని, అయితే 21 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పెన్షన్లను పెంచలేదని నాయకులు అన్నారు.. వయసు మీద పడి శరీరం సహకరించక అంగవైకల్యంతో బాధపడుతున్న కొత్త పింఛన్దారులు రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడు ఇస్తారోనని ఎదురు చూస్తున్నారని అన్నారు. తమకు వస్తాయో రావో అన్న ఆందోళనలో ఉన్నారని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు అయిన బిఆర్ఎస్, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలు ప్రభుత్వాన్ని నిలదీయకుండా చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఇంతవరకు ఏ సందర్భంలోనూ ప్రభుత్వాన్ని నిలదీసిన దాఖలాలు లేవని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ఆరువేల రూపాయలు పెన్షన్ అందిస్తున్నప్పుడు తెలంగాణలో ఉన్న రేవంత్ సర్కార్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వికలాంగులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ మేరకు పింఛన్ల పెంపు చేపట్టకపోతే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామనిచెప్పారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎంఎస్పి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కోహెడ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముట్టడి ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి దివ్యాంగ సోదరులు ,వృద్ధులు వితంతువులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం కోహెడ మండల తహసిల్దార్ కి ఈ మేరకు వినతి పత్రం సమర్పించినట్లు వారు వివరించారు .ఈ కార్యక్రమంలో నాయకులు దుంబాల వేణుగోపాల్, కందిరాజిరెడ్డి, కొనవేని శ్రీనివాస్ ,ఉత్తునూరు శ్రీనివాస్, ఏసి రెడ్డి ధర్మయ్య, ఏ రాములు ,చిట్యాల సంపత్ ,సంపంగి పోచయ్య, అప్పీస రాజయ్య, బొడిగె బాలరాజ్ ,దేశిని మహేందర్ ,పాశం నరేందర్ రెడ్డి ,వైద్యుల శ్యాం కుమార్ ,పిట్టవేణి చంద్రయ్య, బసవరాజ్ శంకర్ , గాలిపెల్లి లింగం, తాడెం కనకయ్య, తాడెం సత్తయ్య , పొన్నాల భారతవ్వ, నరాల పద్మ, పొన్నాల రాజమణి ,వేల్పుల మల్లవ్వ ,గుంట లక్ష్మి ,సూరి ఎల్లవ్వ, కాసింబి ఇంకా పెద్ద సంఖ్యలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పాల్గొన్నారు

## వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్




**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 15 ) ఎల్లారెడ్డిపేట్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల పరిసర ప్రాంతాలలో రాత్రి నుండి కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు చెరువులు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ, రైతులు. జిల్లా కలెక్టర్ గారు, మరియు ఎస్పీ గారు, ఆదేశాల మేరకు, వరద నీళ్లు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో చెరువులు, కుంటలు, వాగుల వద్దకు ఎవరు వెళ్ళవద్దని ముఖ్యంగా యువకులు ఫోటో సెల్ఫీలకు వెళ్లకుండా ఉండాలని దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని. లిఏఎంసీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్ సూచించారు.

# జాతీయ ఇంజనీర్స్ డే వేడుకలు




**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15:**

జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో గల పరిపాలన భవనంలో సోమవారం రోజు న జాతీయ ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు, జాతీయ ఇంజనీర్స్ డే వేడుకలకు ముఖ్య అతిథులుగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్. చిరంజీవి , జనరల్ మేనేజర్ కె. శ్రీనివాసులు పాల్గొన్నారు, జనరల్ మేనేజర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం యొక్క ప్రథమ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యని, ప్రపంచంలో ఎక్కడ చూసినా ఇంజనీరింగ్ లేని ఏరియా లేదని, ప్రస్తుతం ప్రతి పనిలో ఇంజనీరింగ్ ముడిపడి ఉన్నదని, సింగరేణి సంస్థ నూతన సాంకేతికత, ఇంజనీరింగ్ అద్భుతాలతో దేశంలోనే అత్యుత్తమంగా దూసుకుపోతుందని, మోక్షగుండం విశ్వేశ్వరయ్య సెప్టెంబర్ 15 - 1861 తేదీన కర్ణాటకలోని ముద్దేన హళ్లి గ్రామంలో జన్మించారని, వారు భారత దేశ నిర్మాణానికి పునాదులు వేసిన వారిలో ఒకరని భారతదేశ మొదటి ఇంజనీర్ అని ఆయన పుట్టినరోజును'జాతీయ ఇంజనీర్సడే గా జరుపుకుంటున్నామని అన్నారు, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి. సిహెచ్ .చిరంజీవి మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరని సమయపాలన విషయంలో ఆయన చాలా కఠినంగా ఉండేవారని'పనిచేయడమే దైవం'అని ఆయన నమ్మేవారని భారత దేశంలో అనేక ఇంజనీరింగ్ నిర్మాణాలు చేపట్టారని, విశాఖపట్నం ఓడరేవు, తిరుమల ఘాట్ రోడ్డు, మూసీ నది వరదల నియంత్రణకు ప్రణాళికలు రచించారని, మైసూర్ సంస్థానానికి దివాన్ గా పనిచేసినప్పుడు కృష్ణరాజా సాగర్ డ్యాం, భద్రావతి ఇనుము-ఉక్కు కర్మాగారం, ఇంకా ఎన్నో విశ్వవిద్యాలయాలు, పాఠశాలలు స్థాపించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, 1955 సంవత్సరంలో ఆయనకు భారతదేశ అత్యున్నత పురస్కారం' భారతరత్న' లభించిందని ప్రతి ఒక్కరూ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను స్ఫూర్తిగా తీసుకొని భారతదేశ అభివృద్ధిలో పాటుపడాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిఎం, (పి సి ఎస్) ఏం. నరసింహారావు, అధికారుల సంఘం బ్రాంచ్ సెక్రటరీ. సంతోష్ కుమార్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, డీజీఎం (సివిల్) ఖాన్, డీజీఎం (ఈ అండ్ ఎం) పంతుల, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు పాల్గొన్నారు

## వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజ్మెంట్ విద్యార్థులు నిరసన.

- ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కోసం
- వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి. విద్యార్థుల డిమాండ్.
- మొండి వైఖరి బంధు ఇలాగే కొనసాగుతుందని హెచ్చరించారు.




**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా ఇంజనీర్స్ డే ను జరుపుకుంటారు. కానీ ఈ రోజు ప్రభుత్వం మొండి వైఖరితో ఫి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు గత నాలుగు సంవత్సరాలుగా ఇవ్వని కారణంగా సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య గుర్తుగా జరుపుకునే ఇంజనీర్స్ డే ను బ్లాక్ డే గా జరుపుకుంటున్నందుకు చింతిస్తున్నాము అని వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మానవహారంగా విద్యార్థులు ఈ రోజు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం మరియు ప్రిన్సిపల్ అధ్యాపక బృందం విద్యార్థులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బతుకమ్మ కుంటల మరమ్మత్తులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 16**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ డివిజన్‌లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని బతుకమ్మ కుంటల మరమ్మత్తు పనులు, శుభ్రపరిచే కార్యక్రమాలను జి హెచ్ ఎం సి అధికారులు ఏఈ నిఖిల్ ,స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక. ఈ పండుగను ప్రజలు ఆనందంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునేలా కుంటల మరమ్మత్తు, శుభ్రత, లైటింగ్, నీటి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అన్ని పనులను జిహెచ్ఎంసి అధికారులు తక్షణమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు.

## గ్రీవెన్స్ డే లో ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

- అర్జీదారులతో స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు
- సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం



**జగిత్యాల సెప్టెంబర్ 15 జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు.సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేస్తున్న రైతు సంఘాల నాయకులు

- దెబ్బతిన్న పెసర పంటకు నష్టపరిహారం ఇవ్వాలి
- తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు దొండపాటి

**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 15:**
మండలంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పెసర పంటకు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు దొండపాటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, సిపిఐ, సిపిఎం నాయకులతో కలిసి పలు సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 400 ఎకరాల పెసర సాగు అధిక వర్షాలకు నష్టం వాటిల్లిందని, సాగు భూముల్లో రోజుల తరబడి నీరు నిలిచి పంట కుళ్లిపోయిందని అన్నారు. నష్టం అంచనాను



తక్షణమే వ్యవసాయ అధికారులు పరిశీలించి ప్రభుత్వం నుంచీ నష్టపరిహారం అందేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, క్వింటా పెసరను రూ 8500 మద్దతు ధర కల్పించాలని కోరారు. దళారులు రూ 3000 నుంచి రూ 3500 మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, దీంతో రైతులకు నష్టం వాటిల్తోందన్నారు. గతంలో వ్యవసాయ అధికారులు పంట నష్టపరిహారం విషయంలో వ్యవహరించిన వ్యవహార శైలి దుర్మార్గమని, మరల అటువంటి పునరావృతం కాకుండా చూడాలని ప్రజావాణి అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్, సుంకర వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జాలలో మెగా హెల్త్ క్యాంప్

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 :**
జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామంలో సోమవారం రోజున మంచిర్యాలకి చెందిన కంఠేశ్వర ఐ కేర్%డ% ఆప్టికల్ వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు ప్రజలకు క్యాంపులో తలనొప్పి మెడలు గుంజుట హస్వ దృష్టి దీర్ఘ దృష్టి కళ్ళు ఎర్రబడుట మైగ్రేన్ కళ్ళ నుండి నీరు కారుట మొదలైన పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్నవారికి కళ్ళద్దాలు వినియోగించాలని సూచించారు ఈ మెగా హెల్త్ క్యాంప్ ని బెజ్జాల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్తలు పూసాల.సాయికుమార్ ,బద్రి.హరీష్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా గ్రామ ప్రజలు సద్వినియోగపరచుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీ రమాదేవి గారు ,వేముల.నాగరాజు, సుధాకర్ గ్రామ ప్రజలు, యువకులు పాల్గొని క్యాంప్ ని విజయవంతం చేసారు.



# వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు

- టీయూడబ్ల్యుజే ఐజేయూ కమిటీ వినతి...
- భువనగిరి ఎమ్మెల్యే కుంభం హామీ...

**భువనగిరి, సెప్టెంబర్ 15 జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా::**
వర్కింగ్‌జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం భువనగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యుజే ఐజెయూ కమిటీ జిల్లా అధ్యక్షులు యంబ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రతినిధులు కుంభంను కలిసి వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారే అత్యధికంగా జర్నలిస్టుల వృత్తిలో ఉన్నారని వివరించారు. అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారందరికి ఇళ్లు మంజూరు చేయాలని విజప్తి చేశారు. ప్రభుత్వం పేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాలో





జర్నలిస్టులకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. డివిజన్ కేంద్రం నుంచి మున్సిపాలిటీ కొనసాగుతున్న భువనగిరి జిల్లా కేంద్రంలో దశాబ్ధాలుగా పనిచేస్తున్న వారికి ఒక్కరికి కూడా ప్రభుత్వం గతంలో ఇల్లు మంజూరు చేయలేదన్నారు. అలాగే అన్ని మండలాల్లో ఉన్న జర్నలిస్టులు కొన్నేళ్లుగా ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఉన్న జర్నలిస్టులకు రెండవ విడుత ఇందిరమ్మ జాబితాలో ఇళ్లు మంజూరు చేస్తానన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పై అలుపెరుగకుండా శ్రమిస్తున్న జర్నలిస్టులందరికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలనుప్రభుత్వ పరంగా తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యుజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త భట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, యూనియన్ ప్రతినిధులు కందుకూరి సోమయ్య, పాశం నవీన్, పత్తిపాటి ఆనంద్, ఆరె కుమార్, పిట్టలు రమేష్ ,ఎండీ జమాలోద్దీన్, బొడిగిదిలిప్, సతీష్, ముద్దం ఉదయ్‌రెడ్డి, మెరుగు అనిల్, ఎండీ జాకీర్,శత్రునాయక్,కనక బాలకృష్ణ, బొల్లేపల్లి కిషన్, దుబ్బ సురేష్, కూరెళ్ల శ్రీనివాస్, శంకర్, టీజేయూ అధ్యక్షుడు షానూర్ బాబతదితరులు ఉన్నారు.

# కెనాల్ పనులను పునః ప్రారంబించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కందిగడ్డ తండా గ్రామంలో కొన్ని ఏళ్లుగా భూ సమస్యతో నిలిచిన పోయిన కెనాల్ పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య భూ సమస్యకు పరిష్కారం చేసి పనులను ప్రారంభించారు. ఈ కెనాల్ పనులు పూర్తి అయితే అశ్వరవుపేట రిజర్వాయర్ నుండి వచ్చే నీరు వల్ల మందనపల్లి, సాయి గూడెం కంది గడ్డ తండా టంగుటూరు శారాజిపేట కొల్లూరు గ్రామాల చెరువులు నిండుతాయి.బిక్కేరు వాగులో సాయి గూడెం చెక్ డాం వద్ద కలిసిపోతుంది దాదాపు వేల హెక్టార్ల భూములకు సాగునీరు అందుతుంది.ఈ అశ్వరావుపేట, నవాబ్ పేట రిజర్వాయర్ల నుండి వచ్చే సాగునీటి కాలువలు ఆలేరు నియోజకవర్గంలో ఆగిపోయిన కాల్వను ఇప్పటికే ప్రారంభించారు. మందనపల్లి చేరువు నిండితే చుట్టూ ఉన్న గ్రామాల రైతుల పంట పొలాలకూ సాగు నిరంధుతుందని ఈ మేరకు కెనాల్ పనులను ప్రారంభించడం జరిగింది.





# రెవెన్యూ సేవలు షురూ గ్రామాల్లోకి గ్రామ పాలన అధికారులు

**జన సముద్రం న్యూస్ : సెప్టెంబర్ 15 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో పాలన సౌలభ్యం కొరకు గ్రామ పాలన అధికారులను నియమించింది. పెద్దపల్లి తాహశీల్దార్ కార్యాలయ పరిధిలోని 18 మంది గ్రామ పాలన అధికారులు తేదీ 12 సెప్టెంబర్ 2025 శుక్రవారం రోజున విధుల్లోకి చేరారు. సోమవారం రోజు గ్రామ పాలన అధికారులకు గ్రామాల వారిగా కేటాయించిన గ్రామాల వివరాలు తీసుకున్నారు. మంగళవారం నుండి పెద్దపల్లి మండల వ్యాప్తంగా గ్రామాల్లోకి గ్రామ పాలన సేవలు ప్రారంభమయ్యాయి.



# ఎల్కతుర్తి అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణ పనులు,ప్రజల ఆశలు, ఆవేదనలు.

- నత్త నడకన సాగుతున్న పనులు.

**జనసముద్రం న్యూస్ 15 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా కూడలి సుందరీకరణ పనులు తుదిదశకు చేరుకున్నాయి. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో జరుగుతున్న ఈ పనులు పూర్తయితే మండల కేంద్రం రూపురేఖలు మరింత ఆకర్షణీయంగా మారనున్నాయి. కరీంనగర్, సిద్ధిపేట, వరంగల్ ప్రధాన రహదారులను కలుపుతున్న ఈ జంక్షన్ సౌకర్యవంతంగా ఉండటం వల్ల వాహనదారులకు అనేక ప్రయోజనాలు కలగనున్నాయి. అయితే గత కొంతకాలంగా ఈ పనులు నత్తనడకన సాగుతున్నాయనే విమర్శలు ప్రజల నుండి వస్తున్నాయి. వర్షాకాలంలో పనులు ఆగిపోవడం వల్ల స్థానికులు, వాహనదారులు ఎన్నో ఇబ్బందులు, ఎదుర్కొంటున్నారు. సెంట్రల్ లైటింగ్ లేకపోవడం, సైన్ బోర్డులు లేకపోవడం వల్ల వాహన ప్రమాదాలు కూడా జరిగాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సమీప ఇళ్లలోకి వరదనీరు చేరి గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు.స్థానికులు మాట్లాడుతూ, పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తి చేస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి వర్షాల సమస్యలు ఉండవని అని సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.



# సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐలలో జాబ్ మేళా

- అనంతరం సర్టిఫికెట్లను ప్రధానం చేసిన కరస్పాండెంట్స్ కట్ట మోహన్ రెడ్డి,వైశాఖ రెడ్డి
- పలువురు విద్యార్థులు మేథా కంపనీలో ఉద్యోగం సాధించారు
- అనంతరం వారికీ శుభాకాంక్షలు తెలిపిన యాజమాన్యం

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.15) జనసముద్రం న్యూస్**
భువనగిరి పట్టణంలోని సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐ లలో 2023- 2025 బ్యాచ్కు చెందిన విద్యార్థులకు పాసైన సర్టిఫికెట్లను నేడు ప్రధానం చేయడం జరిగింది.మరియు అశోక్ లేలాండ్,స్లైడ్ ఆర్గానిక్,గచ్చి ఎలక్ట్రో,ఏ జి ఐ గ్లాస్ ప్యాక్ భువనగిరి కంపెనీలకు చెందిన వారితోసోమవారం రోజున ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థులకు జాబ్ మేళాను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్లు మాట్లాడుతూ 2011లో మా యొక్క ఐటిఐ లను ప్రారంభించి ఆనాటి నుండి ఈనాటి వరకు



ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపామని ప్రభుత్వ రంగ సంస్థలైన విద్యుత్ డిపార్ట్మెంట్ మరియు రైల్వే డిపార్ట్మెంట్లో చాలా మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందాలని,అదేవిధంగా ప్రైవేట్ కంపెనీలకు చెందినటువంటి చాలా కంపెనీలు మా వద్ద జాబ్ మేళాను నిర్వహించిన సందర్భంలో వందల మంది విద్యార్థులు ఆ యొక్క జాబ్ మేళాలో పాల్గొని సెలెక్ట్ అయి ఉద్యోగాన్ని పొంది,అటు తల్లిదండ్రులకు ఇటు కళాశాల యాజమాన్యానికి మంచి పేరు తీసుకొచ్చి జీవితంలో స్థిరపడ్డారని,అదేవిధంగా నూతనంగా అడ్మిషన్ తీసుకుంటున్నటువంటి విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులకు సూచనప్రాయంగా తెలియజేస్తూ మీ యొక్క పిల్లల్ని మంచి భవిష్యత్తు పొందాలంటే సిద్ధార్థ మరియు శివ సాయి ఐటిఐ లలో అడ్మిషన్ తీసుకొని ఇక్కడ నేర్పించినటువంటి విద్యాబుద్ధులతో జీవితంలో స్థిరపడే విధంగా మేము తీర్చిదిద్దుతామని,మా యొక్క ఎక్స్పిరియన్స్ మరియు మా వద్ద విద్యనాభ్యసించిన విద్యార్థులు జాబులు సంపాదించడమే నిదర్శనమని అన్నారు.ఎంతోమంది పేద విద్యార్థులకు కూడా సహాయపడుతూ వారికి సలహాలు సూచనలు చేస్తూ కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా కృషి చేశామని తెలియజేశారు దయచేసి విద్యార్థులు కూడా గ్రామీణ ప్రాంతాల నుండి భువనగిరి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి మా యొక్క ఐటిఐ లలో అడ్మిషన్ తీసుకొని శ్రద్ధగా వినయంగా కళాశాలకు వచ్చినట్లయితే వారి భవిష్యత్తును వారే తీర్చిదిద్దుకునే అవకాశం పొందుతారని వేరే చెడు అలవాట్లకు విద్యార్థులు గురికాకుండా తల్లిదండ్రుల సహకారం కూడా అవసరమని ఆ విధంగా విద్యార్థులు కళాశాలకు వచ్చి ఉత్తీర్ణత పొందే విధంగా పాటుపడాలని సూచనప్రాయంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గంగారం నాగరాజు, గోరంత భాస్కర్,తంబు సాయి, వంశీ, అనిల్ కుమార్, అరుణ,ఎడ్ల ప్రదీప్,సుమారు 200 నుండి 300 వరకు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యకమైన కాంగ్రెస్ ప్రభుత్వం.

**అంగన్వాడి టీచర్ల ముందస్తు అరెస్ట్..**

**జనసముద్రం న్యూస్ 15 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం.**
మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు సెక్టర్ నాయకులు,రమామనోహర సరోజన,విజయ మాట్లాడుతూ,, హన్మకొండలో జరుగుచున్నా. ధర్నా కు వెలుచున్నా అంగన్వాడి టీచర్లను పోలీసులు అరెస్ట్ చేశారని అన్నారు. ప్రభుత్వాలు మారినా మా బతుకులు మారడం లేదని 1973నుండి అంగన్ వాడి టీచర్లు వెట్టి చాకిరి చేస్తూన్నా మని అంగన్వాడి టీచర్లకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఏఫ్ ఆర్ ఎస్ రద్దు చేస్తూ ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్న నూతన విద్య విధానం లో భాగంగా ప్రి ప్రైమరీ ని అంగన్వాడి సెంటర్లోనే నిర్వహించాలనీ పలు డిమాండ్ లో భాగంగా సోమవారం రోజున మంత్రుల ఇండ్లను ముట్టడించే కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లను ముందస్తు అరెస్ట్ చేయడం బాధాకరమని అన్నారు మేం కోరుకునేది పని దగ్గ వేతనము ఇవ్వాలని ప్రభుత్వానికి వేట్టి చాకిరి చేస్తూ చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నామని పనికి తగ్గ వేతనము ఇవ్వాలని కోరుకుంటూ డిమాండ్ చేస్తూన్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందించి నప్పటికీ స్పందన లేదని కనీసం ఉద్యోగ భద్రత కూడా కరువైందని అంగన్వాడి సెంటర్లు ఏర్పడి దాదాపుగా 50 ఏళ్లు గడుస్తున్న చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించే స్థితిలో లేమాని ఫొటో క్యాప్చర్ ఓటర్ లిస్ట్ (%దీూూ%) లాంటి పనుల తో సతమతమవుతూ అధికారుల వేధింపులతో తట్టుకోలేక కుటుంబ పోషణ కు దూరమౌతున్నమని ఇప్పటికీ రిటైర్మెంట్ బెన్ఫిట్ కూ డా ఆచరణలో లేదని ఈ సందర్భంగా అన్నారు వార మూలో ఒక్క రోజు కూడా సెలవ్ ఉండధని ఆదివారం కూడా పనిచేస్తూ దీనస్థితిలో పనిచేస్తూ నరకయాతన పడుచున్నామని ఈ సందర్భంగా మీడియాతో ఆవేదన చెందారు మా డిమాండ్ల సాధన కోసం ఉద్యమాలు చేస్తున్నామని




అరెస్టులు జైళ్ళు మాకు కొత్తేమీ కాదని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారుఅంగన్వాడీసెంటర్లు ఏర్పాటు అయి ఎండ్లు గడిసిన మా బతుకులు మారడం లేదని అన్నారు మా డిమాండ్లను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించి మంత్రుల ఇండ్లను ముట్టడించి ఉద్యమిస్తామని అన్నారు ముఖ్యమంత్రి మామీద సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని అన్నారు టి ఆర్ ఎస్ ప్రభుత్వం మాపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ప్రజలు తుంగలో తొక్కారని ఎన్నో ప్రభుత్వాలను చూసి మార్చమని ఈ స%శీ%దర్భంగా అన్నారు మా డిమాండ్లను నెరవేర్చే ధాక ఉద్యమిస్తూనే ఉంటామని ఈ సందర్భంగా మీడియాతో వారు హెచ్చరించారు...

# ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి

**జనసముద్రం న్యూస్15 సెప్టెంబర్ 2025.**
తెలంగాణ జేఏసీ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ని నాంపల్లిలోని తెలంగాణ జన సమితి తమ పార్టీ కార్యాలయంలో ల్ తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల గురించి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి నిమ్మల మనోహర్ కలిసి తెలంగాణ ఉద్యమకారులు ఎదుర్కుంటున్న సమస్యలను వివరించారు.గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన కోరికలను నెరవేర్చాలని కోదండరాం దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దానికి ఆయన సానుకూలంగా స్పందించి డిమాండ్ల సాధన కొరకై తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.





జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం,సెప్టెంబర్16.2025

# పెంచిన పెన్షన్లు మంజూరు చేసేదాకా పోరాటం కొనసాగిస్తాం.

- ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అడ్డూరి అనిల్ మాదిగ.
- కోఇన్చార్జి బొంకూరి కార్తీక్ మాదిగ.

జనసముద్రం న్యూస్ 15 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.





వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, నేత గీతా కార్మికులు తదితర పెన్షన్దారులు తమ హక్కుల కోసం గలం ఎత్తారు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం భారీ ఎత్తున ధర్నా చేపట్టి పెన్షన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అడ్డూరి అనిల్ మాదిగ,కో ఇన్చార్జి బొంకూరి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరగగా పెద్ద ఎత్తున వికలాంగులు వృద్ధులు వితంతువులు నినాదాలతో కార్యాలయ ప్రాంగణాన్ని మార్మోగించారు ఈ సందర్భంగా అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ. వికలాంగులకు రూ?6000 వేల పెన్షన్ వృద్ధులు వితంతువులు నేత గీతా కార్మికులు మరియు ఇతరులకు రూ?4000 వేల పెన్షన్ పూర్తిస్థాయి కండరాల క్షిణత గల వారికి రూ?15 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం హామీఇచ్చింది కానీ ఇప్పటికీ అమలు చేయకపోవడం ప్రజలతో మోసం చేసినట్లే అని అన్నారు పెన్షన్ల పెంపు కొత్త పెన్షన్ల మంజూరులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ప్రజల హక్కులను కాపాడేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం అని పేర్కొన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి పెన్షన్లను అమలు చేయకపోతే నిరసనలు తీవ్ర రూపం దాల్చుతాయి అని హెచ్చరించారు. అనంతరం ఆందోళనకారులు తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు పెన్షన్ల సమస్యపై త్వరలోనే పెద్ద ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు ప్రభుత్వం హామీలు గాలికొదిలేస్తే హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతం అవుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు మారుపాక రవీందర్ మాదిగ, వి హెచ్ పి ఎస్ మండల ఇన్చార్జి నార్ల గిరి శ్రీనివాస్, తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ, కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు హింగే భాస్కర్, ఎం ఎస్ పి మండల నాయకులు అంబాల సంపత్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అడ్డూరి నవీన్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు గొల్లమందల చరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు శనిగరం వంశీ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిలుగుల అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి ఆరేపల్లి ప్రశాంత్, దామెర అధ్యక్షులు గంగారపు రాజు మాదిగ, మైస మధుకర్ మాదిగ, పవన్ మాదిగ, వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15



కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పు సాయిలు మృతి చెందారు
విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు తన వ్యక్తిగతంగా 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ కో ఆప్షన్ సభ్యులు రుక్మద్దీన్ నాయకులు దేవయ్య రత్నం పరుష రాములు మాణిక్యం కృష్ణ పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి కి నివాళులు అర్పించిన చల్మెడ



జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా
( సెప్టెంబర్ 15 )ఎల్లారెడ్డిపేట

బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, సీనియర్ నాయకులు కర్ర శ్రీహరిగతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. సోమవారం కర్ర శ్రీహరి గారి స్వగ్రామమైన శనిగరంకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు వెళ్ళి వారి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసి నివాళులర్పించారు. వారి వెంట నాయకులు కల్వకుంట్ల ప్రమోద్ రావు, బుద్ధినేని నర్సింగరావు, పుల్లెల శ్రీధర్, తదితరులు ఉన్నారు.

# కొమరిపాలెం గ్రామంలో నూతనంగా రెడ్డి సంక్షేమసంఘంకార్యవర్గప్రమాణ స్వీకార మహోత్సవం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు సెప్టెంబర్:15



తూర్పుగోదావరి జిల్లా,అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పడిన కొమరిపాలెం రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారం అతిరథ మహారాజుల మధ్య ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. పార్టీలకతీతంగా గ్రామంలోని రెడ్డి కులస్తులందరూ ఏకతాటి మీదకు వచ్చి ఈ సంఘం ఏర్పాటు చేయడంతో ఆదివారం సాయంత్రం కొమరిపాలెం గ్రామంలోని కళ్యాణమండపం వద్ద ప్రమాణ స్వీకార ఉత్సవం అట్టహాసంగా జరిగింది. సంఘం అధ్యక్షులుగా ద్వారంపూడి వెంకటరెడ్డి (డీవీఆర్),గౌరవఅధ్యక్షులుగాకొవ్వూరిసత్యనారాయణ ఒడ్డి( సత్తిబాబు), తాడి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మండ ప్రసాద్ రెడ్డి తదితర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. టిడిపి, వైయస్సార్సీపి పార్టీలకు చెందిన నాయకులు, స్థానిక రైస్ మిల్లుల అధినేతలు, పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రముఖ వైద్యులు ఒకే వేదికపై ఆసీనులు కావడంతో ఈ కార్యక్రమానికి ప్రాముఖ్యత సంతరించుకుంది. ఎక్కడ జరిగనటువంటి అట్టహాసంగా కొమరిపాలెం గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారోత్సవం జరగడంతో పండగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి వీ రెడ్డి, కోశాధికారి మల్లిడి సూరారెడ్డి, యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, టిడిపి యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి, కేపిఆర్ ఇండస్ట్రీస్ అధినేత కొవ్వూరి పాపారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కర్రి వెంకట ముకుంద రెడ్డి, డాక్టర్ జి ఎస్ ఎన్ రెడ్డి, డాక్టర్ తేతల నవీన్ రెడ్డి, సూరారెడ్డి నర్సింగ్ హెూం అధినేత డాక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మండలం లో పెన్షన్ దారుల ధర్నా

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15



కాంగ్రెస్ప్రభుత్వం ని వితంతు మహిళలు, వికలాంగులు , వృద్ధులు , కలిసి ఇచిన హామీ నెరవేర్చమని కాంగ్రెస్ ప్రభుత్వనీ కి డిమాండ్ చేస్తున్నారూ
 వికలాంగులు పింఛన్ ను 6000 పెంచాలి అని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు ఇతర పెన్సిల్దారులకు 4000 పెంచాలి ఇప్పటికే నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నటువంటి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు గౌరవ శ్రీ మందకృష్ణ మాది . ఈ కార్యక్రమంలో వృద్ధులు వితంతుల వికలాంగులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ పోటీలకు పందలపాక విద్యార్థులు

జనసముద్రంన్యూస్:బిక్కవోలు సెప్టెంబర్:15



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు శుక్రవారం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కాకినాడ స్విమ్మింగ్ పూల్ నందు జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 స్విమ్మింగ్ క్రీడ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పందలపాక పాఠశాలకు చెందిన సిహెచ్ కార్తీక్ సూర్య స్విమ్మింగ్ 50 మీటర్స్ ఫ్రీ స్టయిల్ 42 సెకండ్లు మొదటి స్థానం ఎల్ సతీష్50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ 1.02 సెకండ్స్ లోద్వితీయ స్థానం గుత్తుల దినేష్ వర్ధన్ కుమార్ 800 మీటర్స్ ఫ్రీ స్టైల్ 5.54 సెకండ్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. వీరు త్వరలో జరిగే ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించిన పాఠశాల వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజారెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉన్నత స్థానానికి వెళ్లేలా ప్రోత్సహించడం జరుగుతుందని స్విమ్మింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు యువ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది అని వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణలో పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని తెలిపారు ఎంపికైన క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు,అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు,ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీరి రెడ్డి,తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పంపన వీర సత్యనారాయణ,జక్క వీరభద్రం,కళాశాలసీనియర్ఉపాధ్యాయులునాగబాబు,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,గ్రామస్తులు,నాయకులు,విద్యార్థి ని విద్యార్థులు అభినందించారు..

# బలభద్రపురంలో బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ &రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లను ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి



జనసముద్రంన్యూస్:బిక్కవోలు సెప్టెంబర్:15

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురంలో బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో "క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్" లనుఅనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ బలబద్రపురం గ్రామంలో క్యాన్సర్ వ్యాధి ప్రభాలుతా ఉందని ఎక్కువ మంది ప్రజలు క్యాన్సర్ వ్యాధి బారిన పడుతూ ఉన్నారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలలో ఆ విషయం గురించి ప్రస్తావించడం ప్రభుత్వం కూడా సత్వర చర్యలు చేపట్టడం జరిగిందని. ప్రభుత్వం ఇక్కడ ఇంటింటికి స్క్రీనింగ్ టెస్ట్ లు చేయాలని తలపెట్టినప్పుడు కొంతమంది తప్పుడుగా ప్రచారం చేయడం సోషల్ సిగ్మా వస్తుందని ఆస్తుల విలువ తగ్గిపోతుందని దుష్ప్రచారంచేయడంతోప్రజలలోఒకభయాందోళనల ం పరిస్థితి నెలకొని స్క్రీన్ టెస్ట్ లు పట్ల స్పందన లేకపోవడం జరిగిందని. అటువంటి పరిస్థితుల్లో ఆరోజు ప్రజలలో నెలకొన్న భయాందోళనల దృష్ట్యా మూడు రోజుల తర్వాత ఆ క్యాంపు ని విరమించుకోవడం జరిగిందని,మరో ప్రక్క ఇక్కడ ఇటువంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయని అన్వేషించేందుకుగాను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు స్టడీ చేయడం జరుగుతుందని,వాళ్లు కూడానీరికిఈ అసైన్మెంట్ అప్పచెప్పడం జరిగిందని, వారు ఆరు నెలలుగా డిఫరెంట్ డిఫరెంట్ శాంపిల్స్ కలెక్ట్ చేస్తూ అలాగే ఈ చుట్టుపక్కల ఉన్న వివిధ కాలుష్య పరిశ్రమల నుండి వచ్చే వాటి శాంపిల్స్ ని కూడా కలెక్ట్ చేసి స్టడీ చేశారని,రంగరాయ మెడికల్ కళాశాల వారు ఇక్కడ పరీక్షలు నిర్వహించి 1,295 మందికి పరీక్షలు చేస్తే వాటిలో 65 మంది క్యాన్సర్ పేషెంట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని,ఇది నేషనల్ యావరేజ్ కంటే చాలా ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో నేషనల్ మీడియా ఈ సంఘటనపై స్పందించడం దాంతో బాలకృష్ణ,నారా బ్రాహ్మణి బలభద్రపురం గ్రామంలో క్యాన్సర్ పేషంట్లకు సహాయం అందించాలని నిర్ణయించుకోవడం బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా సాయం అందించాలని వారు తనతో మాట్లాడడం తద్వారా ఈరోజు ఇక్కడ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని .ప్రతినెలా మూడేసి రోజులు చొప్పున మూడు నెలల పాటు ఇక్కడ క్యాంప్ ఏర్పాటు చేసి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి అవసరమైన వైద్య సహాయం చేయడం జరుగుతుందని అదే విధంగా ఆయన బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ కి వెళ్ళినప్పుడు మహిళలు ఇబ్బంది పడుతున్న సర్వైకల్ క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ ఏ విధంగా అందించాలి ఒక బలభద్రపురం గ్రామమే కాకుండా నియోజకవర్గం మొత్తం మీద కనీసం ఒక వెయ్యి మంది మహిళలకు ఈ వ్యాక్సిన్ అందించాలి అని వారిని కోరడం, అందుకు వారు సానుకూలంగా స్పందించి మేము కంపెనీస్ తో మాట్లాడి 50% రాయితీ మీద వ్యాక్సిన్ అందిస్తామని వారు చెప్పడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమంలో ఈ వ్యాక్సినేషన్ జరపాలని మేము నిర్ణయించడం, కార్యక్రమానికి స్పందిస్తున్న పారిశ్రామిక వేత్తల భాగస్వామ్యంతో నియోజకవర్గంలో కనీసం 1000 నుండి 1500 మంది మహిళలకు ఈ వ్యాక్సిన్ వేయించేందుకు కృషి చేస్తున్నామని,ఈ వ్యాక్సిన్ చాలా ఖరీదైనది సామాన్యులు భరించలేనిది కావడంతో బసవతారకం హాస్పిటల్ వారి సౌజన్యంతో సిఎస్ఆర్ ఫండ్స్ తో ఉచితంగా ఏ విధంగా వ్యాక్సిన్ వేయించాలి అలాగే ఏ వయసు వారికి ఎన్ని డోసులు డోసులు వేయించాలి అనేది ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు తీసుకొని వెళ్తామని,ముఖ్యంగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేసేది ఒకటే ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పూర్వీకులు చెప్పి ఉన్నారు కావున ప్రజలందరూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి ఈ రోజు రకరకాల కారణాలవల్ల ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని,మనం తినే తిండి వల్ల గాని,కాలుష్య పరిశ్రమల వల్ల గాని ఈ అనర్ధం జరుగుతుందని,కేంద్ర ప్రభుత్వం ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ వాడకం వలన క్యాన్సర్ ఎక్కువగా సంభవిస్తుందని గుర్తించి యూరియా వాడకంపై కూడాప్రజల్లో అవేర్నెస్ తీసుకుని వస్తుందని,ఈరోజు ఇక్కడకు పెద్ద ఎత్తున వైద్య సిబ్బంది రావడం జరిగిందని మోమోగ్రఫీ ఎక్సరేసు అల్ట్రాసౌండ్ ఇవన్నీ తీసుకొని రావడం జరిగిందని,అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అనుమానితులకు అవసరమైన వైద్య సహాయం చేయడం జరుగుతుందని,ఇందుకు సహకరించి గ్రామంలో ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేయవలసిందిగా అందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ సిబ్బంది,అనపర్తినియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు మండలం ఎన్డీఏ నాయకులు, బలబద్రపురంబలభద్రపురం ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

# ముప్పై లక్షల విలువ గల ఎర్ర చందనం స్వాధీనం

- పుంగనూరు లో ఎర్రచందనం తరలిస్తు ఓ వ్యక్తి అరెస్ట్
-ఎర్ర చందనం కారు వదలి పారిపోయిన ముగ్గురు యువకులు.

జనసముద్రం న్యూస్, మదనపల్లి,
పుంగనూరు, సెప్టెంబర్ 15:-



చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం సుగాలిమిట్ట సమీప నేతి గుట్ల పల్లె సమీపంలో కర్ణాకట కు చెందిన ఇన్నోవా కారు లో 30 లక్షలు విలువ చేసే ఎర్రచందనం దుంగలను పోలీసులు పట్టుకోగా, ఒక వ్యక్తి దొరికాడు మరో ముగ్గురు యువకులు పారిపోయారు.



# స్రిగ్ధా కాలనీ లోనీ ఏకగ్రీవం కమిటీ ఎన్నిక కమిటీ అధ్యక్షునిగా ఎలుగల రాజయ్య

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

భువనగిరి పట్టణంలోని స్రిగ్ధా కాలనీ కమిటీ ని ఆదివారం సాయంత్రం కాలనీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం అడ్వకేట్ సిద్ది రాములు ఎన్నికలను నిర్వహించారు. నామినేషన్ ప్రక్రియ అనంతరం అన్ని స్థానాలకు పోటీ ఉన్నప్పటికీ కాలనీ ఐక్యత దృష్ట్యా కాలనీ పెద్దలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేశారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఎన్నికల తంతు రాత్రి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేస్తుందని ఎన్నికైన సభ్యులు ప్రకటించారు. అధ్యక్షులుగా ఎలుగల రాజయ్య, ఉపాధ్యక్షులుగా జక్కా వెంకట్ రెడ్డి, బోల్లేపల్లి సువర్ణ, ప్రధాన కార్యదర్శిగా బోరెడ్డి సంతోష్ రెడ్డి, కోశాధికారిగా మద్దెల రఘుపతి, సంయుక్త కార్యదర్శులుగా డవూరి అనంతప్ప, ఎస్ పి ఉపేందర్, మరో 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎలగల రాజయ్య బైపాస్ లోని సిద్ధ కాలనీ కమిటీ ఏకగ్రీవం కావడానికి సహకరించిన కాలనీ పెద్దలకు కాలనీ కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# గొల్లనపల్లి లైట్ హౌమ్ ఉపాధ్యాయులు జాన్ వైస్లి కు పాన్ ఇండియా ఎడ్యుకేషన్ ప్రతిభ అవార్డు

**గన్నవరం, సెప్టెంబర్ 15 ( జనసముద్రం న్యూస్ )**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, గుంటూరు లోని పాన్ ఇండియా ఐకానిక్ సంస్థ వారు ప్రైవేట్ టీచర్స్ & లెక్చరర్ కి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (టీచర్స్ డే) సందర్భంగా, పాన్ ఇండియా ఎడ్యుకేషన్ ప్రతిభ అవార్డుకు గన్నవరం మండలం గొల్లనపల్లి లైట్ హౌమ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ జీవశాస్త్రం ఉపాధ్యాయులు ఇరుగు జాన్ వైస్లి ని నెక్స్ట్ జనరేషన్ హై స్కూల్ నందు అవార్డు తో సత్కరించారు.

అవార్డు తో సత్కరించబడిన, జాన్ వైస్లి ని లైట్ హౌమ్ ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్ సి.హెచ్ ఎలిషా,

ప్రిన్సిపాల్ ప్రమీల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు



మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజుని పరామర్శించిన అంబేద్కర్ కమిటీ సభ్యులు



**గన్నవరం, సెప్టెంబర్ 15 జనసముద్రం న్యూస్**

కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు అన్నకు కొద్ది రోజులు ముందు అన్న పని చేస్తున్న కంపెనీలో జరిగిన ప్రమాదంలో వారి కుడి కాలు నరాలు మూడు చోట్ల కట్ అవటం జరిగింది. ఈరోజు వారి స్వగ్రామ కంకిపాడు మండలం కుందేరు లో అన్నని కలిసి పరామర్శించడం జరిగింది. మాల మహానాడు కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమవరపు ప్రసాద్, గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు సరిహద్దు ఆంథోనీ,గన్నవరం మండల ప్రధాన కార్యదర్శిమారుమూడిరాంబాబుతదితరులు పాల్గొన్నారు.

# సుండుపల్లి లో చమర్తి కి ఆహ్వానం పలికిన జన సునామీ





- అడుగడునా ఘన స్వాగతం,,,
- అభిమాన పూల వర్షంలో తడిసి ముద్దవుతున్న చమర్తి
- సుండుపల్లి లో చమర్తి పై ఉప్పొంగిన అభిమానం,,

**రాజంపేట నియోజకవర్గం సెప్టెంబర్ 15 జన సముద్రం న్యూస్.**

బాణా సంచాలు,పూల మాలలతో రాజంపేట ఇంచార్జి కి అపూర్వ స్వాగతం,

సుండుపల్లి లో టిడిపి ఇంచార్జి మొదటి అడుగు కు కనివిని ఎరుగని స్పందన,

రాజంపేట టిడిపి రథసారథి పై ఉప్పొంగిన తమ్ముళ్ళ ప్రేమ,మారాజుకుజిందాబాద్‌లు,ఆత్మీయ పలకరింపులు,

పసుపు సైన్యం తో సుండుపల్లి లో పండగ వాతావరణం

# సుండుపల్లి లో అల్లుడు అదరహో





- సర్కిల్ లో చమర్తి సందడి,,,
- సుండుపల్లి అల్లుడు మా రాజు అంటున్న ప్రజలు బ్రహ్మ రథం పడుతున్న మహిళలు, తెలుగు తమ్ముళ్లు,
- అత్తారింటిలో సత్తా చూపుతున్న జగన్ రాజు,,
- భారీ గజమాలతో సుండుపల్లి సర్కిల్ లో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి కి ప్రజల స్వాగతం

**రాజంపేట నియోజకవర్గం సెప్టెంబర్ 15 జన సముద్రం న్యూస్.**

మహా మంగళ హారతులతో మహిళలు ప్రేమాభిమానాలు

పసుపు మయం అయిన సుండుపల్లి సర్కిల్,,

హోరెత్తుతున్న స్వాగతాలు,,

జన హోరు తో వీధులన్నీ పసుపు మయం,,

సుండుపల్లి లో జగన్ రాజు పై ఉప్పొంగిన ప్రేమ,,

మా అల్లుడు బంగారం అంటూ జై తెలుగు దేశం,జై జగన్ రాజు,జై చంద్రబాబు,జై లోకేష్ అంటూ హోరెత్తుతున్న నినాదాలు.

# కొయ్యూరు మాన్యాలను కబ్జా చేసి కోటి రూ క్రయవిక్రయాలు

- స్పందనలో కలెక్టరుకు ఫిర్యాదు చేసిన గిరిజన మహిళ
- అక్రమ నిర్మాణాలను కొమ్ము కాస్తున్నది ఎవరు?

**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 15:**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రం కొయ్యూరు గ్రామానికి చెందిన గ్రామ మాన్యాలను గిరిజనేతరుల కబ్జా చేసి కోటి రూపాయలకు క్రయవిక్రయాలు 1/70, 5 వ షెడ్యూల్ ఏరియా అయినప్పటికీ యదేచ్ఛగా కార్యకలాపాలు చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు. అక్రమ నిర్మాణాలను కొమ్ము కాస్తున్న దెవరు? గిరిజన ప్రాంతంలో గిరిజనేతరుల పైరవీలు. కోరలు చాస్తున్న కబ్జాలు. కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారుల మీనమేసాలు గిరిజన మహిళ వంజరి సంకురమ్మ సామాజిక బాధ్యతగల యువకులతో ఎమ్మార్వో కు ఫిర్యాదు చెయగా అక్రమ నిర్మాణాలు అడ్డుకట్ట. కొయ్యూరులో ఈనెల 18వ తేదీన గ్రామసభ గిరిజనులు గిరిజన సంఘాలు,జేఏసీ సభ్యులు,





హ్యూమన్ రైట్స్ సభ్యులు విధిగా హాజరు కావలసిందిగా కొయ్యూరు యువకులు కోరడమైనది.

# ఆలయ అభివృద్ధికి అడ్డుకుంటున్న తేదేపా నాయకులు

- -ముఖ ద్వారం గేట్ పనులును అడ్డుకున్న వైనం.
- -ఆలయం అభివృద్ధి కన్న తమకు సామాజిక వర్గమే కీలకం..
- -చేసేది ఏమి లేక పనులను నిలిపివేశారు.
- -ఆందోళనలో గేట్ తలుపులు వితరణ దాత...
- -ఆలయ స్థలాన్ని అక్రమంగా కన్యాక్రాంతం చేసి.
- -ఆపై తమకు రాస్తా వదలాల్సిందేనని అడ్డగింపు.
- -ప్రేక్షక పాత్రలో పురావస్తు శాఖ అధికారులు
- -ఆలయాన్ని అభివృద్ధికి సహకరిస్తారే తప్ప అడ్డుకోవడం ఏమిటి.
- -ఆలయ కమిటీ సభ్యులు అసంతృప్తి.





**కుందుర్పి, సెప్టెంబర్ 15 జనసముద్రం**

వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి పనులు జరగ కుండా పలువురు తేదేపా పార్టీ నాయకులు ,సల ఆక్రమిత దార్లు గత రెండు రోజుల క్రితం గేట్ పిల్లర్ల నిర్మాణంను అడ్డుకున్నారు.

మండల కేంద్రమైన కుందుర్పిలో అపార ఘన చరిత్ర కలిగిన,అతి పురాతన ఆలయాలు వెలసిన కోట లక్ష్మీనరసింహా, వీరభద్ర ఆలయాలు ప్రక్కన ప్రక్కన వెలసాయి.వీటికి నాలు దిశలు ప్రహరీ గోడల నిర్మించేలా ప్రయత్నిస్తున్నారు.

ఈ ఆలయం ప్రాంగణంలో అసాంఘిక మద్యం సేవించడం, పేకాట ఆడడం, కార్యకలాపాలకు పడుతున్నారు.

ఈ క్రమంలోనే ఆలయం ముఖద్వారంకు పిల్లర్లు ఏర్పాటు చేసి ఇనుప గేటు నిర్మించే పనులు చేస్తున్నారు. ఆలయ స్థలాన్ని 10 సెంట్లు అక్రమణ చేయడమే కాక, తమకు రాస్తా విడి తీరాల్సిందేనని వీరే ఆలయాభివృద్ధి జరగకుండా అడ్డుకోవడం హాశాస్పధంగా వుంది. తమకు ఆలయ అభివృద్ధి కన్నా తమకు ఓ సామాజిక వర్గమే కీలకమని, ఆలయంలో కళ్యాణ మండపం నిర్మించవద్దని మి మాన్యం పొలంలో నిర్మించుకోండని గ్రామస్థులతో వారు మాటల వాగ్వివాదంకు దిగారు. ఇక చేసేది ఏమీ లేక పనులు చేయించి నిర్వాహకులు, కమిటీ సభ్యులు ఇరువురు వారు పై అసంతృప్తి చెంది పనులు నిలిపివేశారు. వీరభద్ర స్వామి ఆలయానికి గేట్ చేయడం కోసం ఇదే గ్రామానికి చెందిన నవీన్ గేట్ కు ఆర్థిక వితరణ చేశారు.దింతో ఆగేట్ను పెట్టకుండాఅడ్డుకోవడంతో ఆయన దాత ఆందోళన చెందుతున్నారు. మా ఆలయ స్థలన్ని కబ్జా చేసి ఆపై రాస్తావిడాలని ఆలయ కమిటీ వారిపైన దౌర్జన్యం చేయడం సబబు కాదుని గ్రామస్తులు బహిరంగంగా దుయ పడుతున్నారు. అక్రమార్కులుకు ఈ స్థలం మాది అని ఎలాంటి ఆధారాలు లేవు. అయిన అన్యా కాంతమైన ఆలయ స్థలాన్ని రక్షించడానికి పురావస్తు శాఖ అధికారులు, రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు అందించి, కాళ్లు అరిగేలా తిరిగిన చివరికి పరిరక్షణ చర్యలు తీసు కోలేదన్నారు. కాగా అందరికీ సంబంధించిన ఆలయాలకే రక్షణ కరువైనప్పుడు ఇక ఓ సామాన్యులకే ఏమిన్యాయం చేస్తారని ప్రజలు మండిపడుతున్నారు.

ఆలయ స్థలంలో గేటు పెట్టుకుంటే వీరు అడ్డుకోవడం మహా దుర్మార్గమన్నారు అక్రమార్కులకి అధికారులు వంత పాడం ఏమిటో తెలియ రాలేదని,ఆ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తాదులు మదన పడుతున్నారు. ఎవరైనా సరే వ్యక్తులు ఆలయ అభివృద్ధికి ఖచ్చితంగా సహకరిస్తారు, కానీ ఇక్కడ కొంతమంది పెద్ద మనుషులు, పలువురు టిడిపి నాయకులుఅభివృద్ధినిఅడ్డుకొని,అభివృద్ధినిరోధకలు గా మారడం గ్రామ చరిత్రలో నిలవడం తగదని గ్రామస్తులు , ఆలయ కమిటీ వారు, ఆందోళన చెందుతున్నారు. వీరు ఆలయ స్థలంలో ముద్వారం గేటను నిర్మిస్తుంటే అడ్డుకోవడం ఏమిటని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులుచూసిచూడనట్టుకళ్ళుమూసుకోవడంతోనే ఇలాంటి ఘటన గ్రామంలో ఎక్కడో ఒకచోట అధికము వుతున్నాయని చెప్పవచ్చు. ఈ విషయాన్ని జిల్లా పురావస్తు శాఖ అధికారులు దృష్టికి విలేకరులు ఆలయ కమిటీ సభ్యులు తీసుకెళ్లడం జరిగింది. ఇకనైనా జిల్లా పురవస్తు శాఖ ఏడి అధికారులు స్పందించి ఆలయ స్థలం అన్యాక్రాంతం చేసిన వారిపైచర్యలుతీసుకొనిపరిరక్షించాల్సిన ఆవశ్యకతను ఎంతైనా ఉంది.

# టీడీపీ నాయకుడికి కన్నీటి వీడ్కోలు!.

## -నివాళులర్పించిన టీడీపీ నాయకులు!

**కుందుర్పి, సెప్టెంబర్ ,15, జనసముద్రం :**

మండల పరిధిలోని జానంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, హంపిలి, విరుపాక్షి నిన్నటి రోజును అల్లాపురం నుంచి యానం పల్లికి వచ్చే మార్గమధ్యంలో ద్విచక్ర వాహనంలో అదుపుతప్పి గుంతలో పడి రోడ్డు ప్రమాదంలో మరణించారు. వెంటనే 108 వాహనంలో మెరుగైన చికిత్స కోసం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ తుది శ్వాస వీడారు. ఆదివారం, కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించారు. అనంతరం, కళ్యాణదుర్గం శాసనసభ్యులు, అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు, కుందుర్పి మండల టీడీపీ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విరుపాక్షి భౌతికకాయంపై పూలమాలలు సమర్పించి, నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసారు. జానంపల్లి నాయకుడు పార్టీకి చేసిన సేవలను చివరిగా గుర్తుచేసుకొని, ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. కుటుంబానికి ప్రతి దిక్కున యజమాని మృతితో భారత్ జయమ్మ, ఇద్దరు, కుమారులు కన్నిటి పర్యావంతం చెందారు.

విరూపాక్షి పార్దివ దేహానికి వాళ్ల అర్పించి టిడిపి పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అపిలేపల్లి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు,టి,ఈరన్న, అపిలేపల్లి టీడీపీ సీనియర్ నాయకులు, కర్తనపర్తి రామాంజినేయులు, కుందుర్పిమండల, టీడీపీ అధ్యక్షులు, జి,ధనుంజయ, పార్టీ నాయకులు కుందుర్పి రామమూర్తి, డీలర్,



ఓబులేషు, హనుమంతరాయుడు, వెలుగు, సిసి, కామరాజు, మల్లికార్జున, లోకేష్, మద్రిస్వామి, శెట్టూరు మాజీ ఎంపీపీ, చిత్తప్ప తదితరులు కన్నీటి వీడ్కోలు పలికిన వారిలో వున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ,జి, రవి, కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్, ఓబయ్య, మాజీ కోఆప్షన్ మెంబర్, తాహిర్‌భాష,చిరంజీవి,గోపాల్,నాయకులుపాల్గొన్నారు.

# గుడివాడ మండలంలో డ్రోన్ ద్వారా....

## వరి పొలంలో రసాయనాల పిచికారి పరిశీలించిన ఎమ్మెల్యే.

- యాంత్రికరణ వ్యవసాయంతో రైతాంగానికి ప్రయోజనాలు: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- గుడివాడ మండలంలో డ్రోన్ ద్వారా.... వరి పొలంలో రసాయనాల పిచికారి పరిశీలించిన ఎమ్మెల్యే
- ఆధునిక వ్యవసాయంపై రైతులు దృష్టిపెట్టాలని సూచించిన... ఎమ్మెల్యే రాము
- సాంకేతికంగా అందుబాటులోకి వచ్చిన యాంత్రికరణ వ్యవసాయంతో రైతాంగానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.







**జనసముద్రం న్యూస్**
**గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.16.**

గుడివాడ రూరల్ మండలం తట్టివర్రు గ్రామంలో డ్రోన్ సహాయంతో వరి పొలంలో రసాయనాల పిచికారి విధానాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ఉదయం పరిశీలించారు. డ్రోన్ ద్వారా ఫెస్టిసైడ్స్ స్ప్రే చేయడంతో కలిగే పరయోజనాలను వ్యవసాయ శాఖ అధికారులు ఎమ్మెల్యే రాము మరియు రైతాంగానికి వివరించారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్వయంగా డ్రోన్ ఆపరేట్ చేస్తూ ఒక ఎకరా పొలానికి రసాయనాలను స్ప్రే చేశారు. గ్రూపుగా ఏర్పడి డ్రోన్ సేవలను అందుబాటులోకి తెచ్చిన రైతులను ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ....వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద, రైతాంగ వ్యవసాయ అవసరాల నిమిత్తం ప్రభుత్వం డ్రోన్ సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు.

ఐదుగురు రైతులు గ్రూప్ గా కలిసి వస్తే 10 లక్షల విలువ ఉండే డ్రోన్ 8 లక్షల సబ్సిడీతో ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. డ్రోన్ ద్వారా కేవలం ఆరు నిమిషాల వ్యవధిలో ఒక ఎకరా మొత్తం రసాయలను స్ప్రే చేయవచ్చని ఎమ్మెల్యే రాము చెప్పారు. యాంత్రికరణతో కూడిన వ్యవసాయం చేయడం ద్వారా రైతాంగానికి ఎంతో ఖర్చుతో పాటుగా సమయం కూడా ఆదా అవుతుందన్నారు. నియోజకవర్గంలోని రైతాంగానికి యాంత్రికరణ సేవలు మరింత అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు గొర్రెపత్తి శ్రీనివాసరావు, కర్రే వెంకటగిరి, సాంబయ్య, వంశీకృష్ణ, సురపనేని చిన్నబాబు, జనార్దన్ రావు, మసిముక్కు గోపాలకృష్ణ, కటారి ప్రసాద్, సుబ్బారావు....గ్రామ టిడిపి నాయకులు కైలే కాళిదాసు, కొండవీటి ఫణీంద్ర, సర్పంచి నిర్మల కుమారి, గంజి సాంబశివరావు, మత్తి వెంకటేశ్వరరావు, జవనపుడి దుర్గారావు, డాక్టర్ విక్టర్ పాల్, గౌతమ్ రాయి, లంకపెల్లి బాబి, కైలే రంజిత్ కుమార్, తిరుపతిరావు, వ్యవసాయ శాఖ అధికారులు గుడివాడ ఎస్ కవిత, ఏంఏవో అనంతలక్ష్మి , విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉదయ్,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూస్తాం,

- వానరాచపల్లి లో తాగునీటి బోరు ప్రారంభించిన చమర్తి
- రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తికి హారతులు పట్టిన మహిళలు గ్రామస్తులు.

**రాజంపేట నియోజకవర్గం**
**సెప్టెంబర్ 15 జన సముద్రం న్యూస్.**

సుండుపల్లిబీగ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతున్నామని రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీచమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం టిడిపి ఇంచార్జి హోదాలో తొలిసారి సుండుపల్లి మండలానికి విచ్చేస్తున్న ఆయన



మార్గమద్యంలో వానరాచపల్లి లో తాగునీటి బోరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం



చమర్తి మాట్లాడుతూ సుండుపల్లి మండలంలో ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా చేస్తామని,ప్రతి ఒక్కరికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఆయన తెలియజేశారు.

# రోడ్డు పనులు ప్రారంభం

## రోడ్డు పనులు ప్రారంభించిన వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**

అల్లూరి జిల్లా హుకుంపేట మండలం లోని,గన్నేరుపుట్టు డొంకిన వలస- చిలకల పుట్టు గ్రామానికి కొత్త రోడ్డు పనులను హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు ,స్థానిక సీపీఎం పార్టీ వార్డు మెంబర్ లు మజ్జి రాజారావు,వలసనైని వంశీ,ప్రజల తో కలసి...మండల పరిషత్ 15 వ ఆర్థిక సంఘం రూ 5 లక్షల నిధుల రోడ్డు పనులను ప్రారంభించారు.

వైస్ ఎంపీపీ మాట్లాడుతూ... ఈ రోడ్డు నిర్మాణం తో...ప్రజలకు నడక బాధ తగ్గి,పండించిన ధాన్యం, కాఫీ,మిరియాలు,రాజ్ మా కందులు తెచ్చు కోవడానికి రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో...స్థానిక టీడీపీ కూటమి నాయకులు తామర్ల సుబ్బారావు,డొంకిన వలస స్కూల్ చైర్మన్ దుంబేరి సురేష్,గ్రామ పెద్దలు దుంబేరి మల్లన్న,గెడ్డ వలస మాజీ వార్డు మెంబర్ జంగిడి వెంకట రావు,మజ్జి అప్పారావు,దుంబేరి మల్లు దొర,మజ్జి రాంప్రసాద్, సీదరి నాగేశ్వరరావు, మజ్జి అప్పారావు,మజ్జి కొండన్న,మజ్జి పున్న,మజ్జి శంకర్ రావు,నందోలి అప్పారావు, సూడిపల్లి అప్పన్న,సూడిపల్లి సింహాద్రి నాయుడు,దుంబేరి మత్స్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15.**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలోని మాచర్ల పట్టణంలో గల ఎమ్మార్వో ఆఫీస్ నందు సోమవారం నాడు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నూతన స్మార్ట్ కార్డు లకు క్యూర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళి, మాచర్ల ఎమ్మార్వో కిరణ్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కూటమి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ కి మద్దతుగా పెనమలూరు లో ర్యాలీ.

**:జనసముద్రం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో ఇంచార్జ్**
**పెనమలూరు నియోజకవర్గంకృష్ణా జిల్లా, పెనమలూరు.**



రాహుల్ గాంధీ కి మద్దతుగా పెనమలూరు లో ర్యాలీ... పాల్గొననున్న ఇండి కూటమి ముఖ్య నాయకులు.. ( గిడుగు రుద్రరాజు, జేడీ శీలం, ధనేకుల మురళి )

ఈ సందర్భంగా పెనమలూరు ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశం నిర్వహించారు

కొసనం రాము....తాడిగడప మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు...

**కామెంట్స్...**

సెప్టెంబర్ 17 న పెనమలూరు నియోజకవర్గం తాడిగడప నుండి పోరంకి వరకు " ఓట్ చోర్ - గద్దె చ్ఛోడ్ కి అనుగుణంగా రాహుల్ గాంధీ కి మద్దతు గా ర్యాలీ నిర్వహిస్తున్నాం...

ఇండి కూటమి లోని ముఖ్య నాయకులు అందరూ పాల్గొంటారు...

తాడిగడప ఆల్ఫా కేఫ్ నుండి పోరంకి గాంధీ బొమ్మ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నాం..

కృష్ణా జిల్లాలో కూడా ఓట్ చోర్ ఏ విధంగా జరిగింది అని ప్రజల్లో చైతన్యం కల్పిస్తాం..

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యవహరించడాన్ని ఖండిస్తూ నిరసన తెలుపుతాం...

రాజశేఖర్ వర్మ ..

కంకిపాడు మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు ( కామెంట్స్ )

17 వ తారీకు జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...

ఓట్ చోర్ - గద్దె చ్ఛోడ్ కార్యక్రమాన్ని ఎలాగైనా ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ గట్టి సంకల్పంతో ఉన్నారు..

బీజేపీ వ్యతిరేక కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమానికి కలిసి రావాలి

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులు మంజూరు గాక ఇంజనీరింగ్ విద్యార్థుల ఇక్కట్లు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 15:**

ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విధులు మంజూరు గాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2023- 24, 2024 -25 విద్యా సంవత్సరాలుగాను విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విధులు మంజూరు చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాప్యం చేస్తోంది. ఒక్క విద్యా సంవత్సరానికి గాను సుమారు ఒక విద్యార్థికి 59 వేల రూపాయల ప్రభుత్వం ఇంజనీరింగ్ కాలేజీలకు చెల్లించాల్సింది. కడప జిల్లా అన్నమయ్య జిల్లాల్లో విద్యార్థులు వందలాదిమంది ఉన్నారు వీరికి ఫీజు రీయంబర్స్మెంట్ నిధులు ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో విద్యార్థులకు కొన్ని కాలేజీలు సర్టిఫికెట్లను పంపిణీ చేయలేదు. మరికొన్ని కాలేజీలు విద్యార్థుల చేత బలవంతంగా ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వసూలు చేస్తున్నారు సర్టిఫికెట్లు విద్యార్థులకు అంతకపోవడంతో ఉద్యోగాల ఇంటర్వ్యూలకు హాజరు కాలేకపోతున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ నిధులను మంజూరు చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు

# టీ నర్సాపురం మండలం లో 200 లీటర్లు పులిసిన బెల్లపు ఊటును ధ్వంసం





**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 15:**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి.బి.శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా, ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో , ఎక్సైజ్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి కృష్ణాపురం గ్రామములోఎక్సైజ్నేరములుకొరకుదాడులునిర్వహించగా భూక్యా సర్వేశ్వర రావు మరియు భూక్యా రాజు కు సంబంధించిన (200) లీటర్లు పులిసిన బెల్లపు ఓటును ధ్వంసం చేసి వారిద్దరిని అదుపులో తీసుకొని, వారిరువురు పై కేసు నమోదు చేయడమైనది!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

# అసెంబ్లీ సమావేశంలో ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించాలీ

## జాతీయ ఆర్ఎంపీ పీ ఎంపీ సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్..



**విజయవాడ (జనసముద్రం న్యూస్)**

విజయవాడ ..ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు 18 తేదీ నుంచి జరుగు తున్న సందర్భంగా అసెంబ్లీ సమావేశాల్లో గ్రామీణ వైద్యులు కు ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలి ఎన్నికలు లో కూటమి నాయకులుఇచ్చినహామీ నమ్మి కూటమి నాయకులకు గ్రామీణ వైద్యులు సహాయ సహకారాలు అందించి కూడిన ప్రభుత్వం గెలుపుకు కారకులుగా నిలిచారు గ్రామీణ వైద్యుల మాటను నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి గెలవడానికి కారకులుగా నిలిచారు అధికారంలో లేని సమయంలో ఎన్నికల్లో హామీ ఇవ్వడం అధికారం వచ్చిన వెంటనే గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన రాజకీయ నాయకులు నేడు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం అసెంబ్లీలో గ్రామీణ వైద్యుల సమస్య గురించి కనీసం చర్చించక పోవడం బాధాకరం కొందరు ప్రజాధరణ లేని నాయకులు మాజీలు నాయకులు గ్రామీణ వైద్యుల సభలు సమావేశాలలో ముఖ్య అతిథులుగా వచ్చి ఉఖ దంపుడు ఉపన్యాసం ఇస్తూ గ్రామీణ వైద్యుల సమస్యలను మంత్రి వర్యులతో ముఖ్యమంత్రి వర్యులతో చర్చిస్తామని సమస్యలు పరిష్కరిస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. వారికి చిత్తశుద్ధి ఉంటే కనీసం ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వని నాయకుల నుండి అపాయింట్మెంట్ ఇప్పించి వారిని కలిపి ప్రయత్నం చేయరు వారు వారి స్వప్రయోజనాల కొరకు వారి పేరు ప్రతిష్టలు పెంపొందించడం కొరకు పదవుల కొరకు ఎన్నికల లో మద్దతు కోరకు గ్రామీణ వైద్యుల సమస్యను వారికి అనుగుణంగా మార్చుకుంటున్నారు కనీసం గ్రామీణ వైద్యుల సమస్య మీద గతంలో ఇచ్చిన జీ వో ల మీద వారికి అవగాహన కూడా ఉండదు వారి మాయమాటలు నమ్మి కొందరు సంఘాల నాయకులు సభ్యులు వద్ద చందాల వసూలు చేయడం బాధాకరం సమస్య పరిష్కారం కంటే కొన్ని సంఘాల నాయకులు వసూలు ఎక్కువగా ఉన్నవి కొందరిని బెదిరించి మరి వసూళ్లు చేస్తున్నారని కొందరు ఆరోపణ అసలే అంతంత మాత్రం పది పరక సంపాదన లో ఇలాంటి నాయకుల వసూలు వలన మరింత ఆర్థికంగా ఇబ్బందులకు గురి అవుతున్నారు చిత్తశుద్ధి కలిగిన నాయకులు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తో చర్చించి పరిష్కారం చూప వలెను సభలో సమావేశాలు ఐక్యత రాగాలు వారి స్వలాభం కోసమా సమస్య పరిష్కారం కోసమా అని కొందరుసభ్యులువాపోతున్నారుముఖ్యమంత్రివర్యులు ఉపముఖ్యమంత్రివర్యులుఆరోగ్యశాఖ మంత్రివర్యులు ఆర్థిక శాఖ మంత్రివర్యులు కలిసి గ్రామీణ వైద్యుల సమస్యను శాశ్వత పరిష్కారం కొరకు ప్రయత్నం చేయవలెను అలా జరగకపోవడం కారణంగా ప్రభుత్వానికి సంఘాలకు సభ్యులకు మధ్య మధ్యవర్తిత్వం వలన ఎలాంటి ఉపయోగం ఉండదు అంతకంటే ఎక్కువ నష్టం జరుగుతుంది గతంలో కూడా కొందరు స్వార్థపరులు వారి పదవుల కోసం వారి పేరు ప్రతిష్టలు పెంపొందించడం కొరకు గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం ఒక జీ వో ను ఇవ్వడం ఆ జీవో కాలగర్భంలో కలిసిపోవడం జరిగింది చిత్తశుద్ధి గా గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించిన నాయకులే గ్రామీణ వైద్యుల గుండెల్లో ఉంటారు అలా కాకుండా వ్యక్తిగత స్వార్థం కొరకు వారి అవసరాల కొరకు గ్రామీణ వైద్యుల సమస్యలను సంఘ నాయకులను సభ్యులను ఉపయోగించుట దురదృష్టకరం గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని కూటమి ప్రభుత్వం చేయవద్దని18 వ తేదీ నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో శాసనసభ్యులు మంత్రులుఉపముఖ్యమంత్రివర్యులుముఖ్యమంత్రివ ర్యులు గ్రామీణ వైద్యుల సమస్య ను చర్చించి శాశ్వత పరిష్కారం చూపాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని విన్న వించు కుంటు న్నాము అని జాతీయ ఆర్ఎంపీ పీ ఎంపీ సంఘాల సమైక్య అధ్యక్షులు జాతీయ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరవం డాక్టర్ అవార్డు గ్రహీత డా..కొండి శెట్టి సురేష్ బాబు

# ఇంజనీరింగ్ రంగానికి తలమానకం "మోక్షగుండం"

**- లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ఇంజనీర్ వీరమాచినేని రామబ్రహ్మం**
**- హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ లో ఘనంగా 58వ ఇంజనీరింగ్ డే వేడుకలు**





**గన్నవరం నియోజకవర్గ (జన సముద్రం న్యూస్)**

భారతదేశంలో ఎవరికి సాధ్యం కాని పనుల నిర్మాణాలను అబ్బురపరిచే నీటి ప్రాజెక్టులు రూపకల్పన చేసిన మోక్షగుండం విశ్వేశ్వరాయ ఇంజనీరింగ్ నైపుణ్యం ఈనాటికి వేయినోళ్ళ కొనియాడ బడుతుందని లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్,ఇంజనీర్వీరమాచినేనిరామబ్రహ్మంఅన్నారు. ఈరోజు ఉదయం లైన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరాయ 164వ జన్మదినం - 58వ ఇంజనీరింగ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పంచకర్ల రమేష్ చక్రవర్తి అధ్యక్షతన సమావేశమై మోక్షగుండం విశ్వేశ్వరాయకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సమాజానికి సేవలు అందిస్తున్న విద్యుత్ శాఖడిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.ఆర్. కళ్యాణి, జలవనరుల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కుందేటి ప్రసన్నకుమార్, బి.ఉదయ్ కిరణ్, కే. సూర్యతేజ లను పూలమాలలు వేసి దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు.

ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్గవర్నర్వీరమాచినేనిరామబ్రహ్మంమాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరాయ ఇంజనీరింగ్ ప్రతిభకు ఆయన దేశానికి చేసిన ఎనలేని సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సత్కరించడమే కాకుండా ఆయన జన్మదినం అయిన సెప్టెంబర్ 15వ తేదీని భారతీయ ఇంజనీర్ల దినోత్సవం గా ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు.

లయన్స్ డిస్ట్రిక్ట్ అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ, జలవనరుల రంగ నిపుణులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ విశాఖపోర్టు రక్షణకోసం, తిరుమల ఘాట్ రోడ్ నిర్మాణంకోసం విశ్వేశ్వరాయ విశేషంగా కృషి చేశారని భారతదేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా చెక్కుచెదరుని నిర్మాణాలకు ఆయన ఊపిరి పోసారని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, లయన్స్ క్లబ్ కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు,కోశాధికారి అక్కినేని రాఘవేంద్రరావు, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు అక్కినేని శ్రీనివాస్ ఫణీంద్ర,చలసానివెంకటేశ్వరరావు, ఎన్.ఎస్.వి.శర్మ, నందిగం వెంకటేశ్వరరావు, కలపాల రంగారావు, గూడపాటిరత్నశేఖర్,మత్తిసాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్



**జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 15**
**రాయచోటి, మదనపల్లి,-**

రాష్ట్ర ప్రభుత్వ సాధారణ బదిలీలలో భాగంగా, ఇంతకు ముందు అన్నమయ్య జిల్లా ఎస్పీగా ఉన్న శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ కృష్ణా జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు.

ఆయన స్థానంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహించిన శ్రీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీగా నేడు బాధ్యతలు స్వీకరించారు.

బాధ్యతలు స్వీకరించే సందర్భంగా ఏఆర్ సిబ్బందిచే గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత మీడియా సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ "అన్నమయ్య జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను" అన్నారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి, డిజిపి , కర్నూల్ రేంజ్ డీఐజీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు.

మహిళలు, పిల్లలపై నేరాల నివారణకు ప్రత్యేక దృష్టి. మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి.జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారిస్తాం.

చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై గట్టి నిఘా ఏర్పాటు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను చట్టపరంగా వేగంగా పరిష్కరిస్తాం.

పెరుగుతున్న సైబర్ నేరాల నివారణకు గట్టి చర్యలు & ప్రజలకు అవగాహన కార్యక్రమాలు.

మాదకద్రవ్యాల నివారణ విషయంలో రాజీ లేని పోరాటం చేస్తాం. డిజిటల్ అరెస్టులు, ఆధార్, క్రెడిట్ కార్డ్ మోసాలపై పెద్ద ఎత్తున ప్రచారం.

కళాశాలలు, పాఠశాలల్లో శక్తి టీమ్స్, మహిళా పోలీసులు, మీడియా సహకారంతో సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై అవగాహన.

ప్రజలు & మీడియా సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం అని చెప్పుకొచ్చారు.

పోలీస్ అధికారులు నేర నియంత్రణలో గట్టి చర్యలు తీసుకోవాలని, ప్రజల నమ్మకం పొందేలా ప్రజలతో స్నేహ సంబంధాలు పెంచుకోవాలని, ప్రజలందరూ భయరహితంగా జీవించేలా చూడటం పోలీసు శాఖ ధ్యేయం అని.

సైబర్ నేరాలను అరికట్టేందుకు ఆధునిక సాంకేతికత వినియోగించు కోవాలని పలు సూచనలు చేసారు.

2020 బ్యాచ్ లో ఐపీఎస్ కు ఎంపికయ్యారు. 2021లో ఐఏఎస్ కు ఎంపికయ్యారు. వీరి తల్లి పార్వతి (గృహిణి) తండ్రి కె. వెంకటరమణ గారు అడిషనల్ ఎస్పీ గా శ్రీకాకుళం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఐఏఎస్ గా ఎంపికైనప్పటికీ తన తండ్రిని స్పూర్తిగా తీసుకొని ఐపీఎస్ గా కొనసాగుతున్నారు. నేడు అన్నమయ్య జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించారు.

జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ యం. వెంకటాద్రి గారు, రాజంపేట ఏఎస్పీ శ్రీ. మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపీఎస్ గారు, మదనపల్లి డిఎస్పీ ఎస్.మహేంద్ర గారు, రాయచోటి డిఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్ గారు, ఏఆర్ డిఎస్పీ యం. శ్రీనివాసులు గారు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది కొత్త ఎస్పీ గారిని కలసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి ఎస్ పి గారికి స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటి కాగితాలు పోయినవి ఆటో ఎక్కి దిగి వస్తుండగాదారిలో పోయినవి

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15 సూర్యాపేట జిల్లా రిపోర్టర్ అలవాల రవి**

హుజూర్నగర్ పట్టణంలోని నాలుగో వార్డులో జక్కి విగ్నేశ్వరమ్మ అనే నేను ఆటో ఎక్కి దిగి జిరాక్స్ కోసం షాప్ దగ్గరికి వెళ్లి చూసుకోగానే ఇంటి కాగితాలు మార్గమధ్యలో పోయినవి దయచేసి ఎవరికైనా దొరికితే ఈ ఫోన్ నెంబర్ కి ఫోన్ చెయ్యగలరు 8977451214



# ఫ్రాంక్లిన్ కి అభినందనలు తెలిపిన ఎన్ సరోజిని

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా సెప్టెంబర్ 15.**

న్యూటాన్స్ ఇంజనీరింగ్ కళాశాల 03.09.2025 నుండి 14.09.2025 తేదీ వరకు నిర్వహించిన ,రాష్ట్రస్థాయి జూనియర్ కాలేజి క్రికెట్ టోర్నమెంట్ లో ఆదివారం నాడు జరిగిన మ్యాచ్ నందు నాగార్జునసాగర్ ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానం లో గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేతుల మీదుగా రూ 15000 నగదు బహుమతి తో పాటు ప్రశంసా పత్రాలు మెడల్స్ ను అందుకోవటం ఎంతో గర్వ కారణంగా ఉందంటూ



కళాశాల ఫిజికల్ డైరెక్టర్ (కాంట్రాక్ట్ ఉద్యోగి ) ఫ్రాంక్లిన్ ను కళాశాల ప్రిన్సిపల్ ఎన్. సరోజినీ అభినందించారు. ఫ్రాంక్లిన్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన కళాశాల ప్రిన్సిపాల్ కి



ధన్యవాదాలు తెలుపుకోవడం జరిగింది. అనంతరం కళాశాల సిబ్బంది అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఫ్రాంక్లిన్ ని అభినందించారు.

# సురవరం సుధాకరరెడ్డి ఆలోచనలు కొత్త తరాలకు మార్గదర్శకం

- పాలకుల విధానాలపై సమర శంఖం పూరించిన సురవరం
- విద్యార్థి, యువజన ఉద్యమాలకు సురవరం దిక్సూచి
- వామపక్షాల ఐక్యత కోసం సురవరం పరితపించారు
- నరసరావుపేటలో సురవరం సంస్మరణ సభకు
- హాజరైన వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు







**జనసముద్రంన్యూస్, నరసరావుపేట, సెప్టెంబర్ 15:**

సీపీఐ మాజీ పార్లమెంట్ సభ్యుడు,మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర రెడ్డి ఆశయ సాధనకు పునరంకితం కావాలని పలువురు పలువురు నాయకులు చెప్పారు. సురవరం సుధాకరరెడ్డి సంస్మరణ సభ పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో సోమవారం నిర్వహించారు. ఈ సభకు పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఎ మారుతీవరప్రసాద్ అధ్యక్షత వహించారు. జిల్లా నలుమూలల నుంచి విశేష సంఖ్యలో సీపీఐ కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. ముందుగా నాయకులు సురవరం సుధాకరరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

సమరశీల పోరాటాల వైపు సురవరం : ముప్పాళ్ల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి

సభలో ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ తనకు సురవరం సుధాకరరెడ్డికి అత్మీయ సంబంధం ఉండేదని గుర్తు చేసుకున్నారు. సురవరం సుధాకర రెడ్డి వామపక్ష ఐక్యత కోసం పరితపిస్తూ వామపక్ష ఐక్య ఉద్యమాన్ని నిర్మించారని తెలపారు. అనేక ప్రపంచ దేశాలు పర్యటిస్తూ విప్లవ సిద్ధాంతాలను అంశాలను శోధించి కమ్యూనిస్టు మహానేతగా ఎదిగాడని వెల్లడించారు. అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను సవాళ్లను 20 సంవత్సరాల ముందే వాటి ప్రమాదాలు పర్య వస నాలను పసిగట్టి పార్టీ శ్రేణులను సమరశీల పోరాటాల వైపు నడుపుతూ భారత విప్లవోద్యమాన్ని నిర్మించారని పేర్కొన్నారు. సీపీఐ నిర్మాణాన్ని పటిష్ట పరుస్తూ పాలకుల విధానాలపై సమర శంఖం పూరించారని తెలిపారు. ఏ అంశంపైనైనా మాట్లాడే జ్ఞానం ఆయన సొంతమన్నారు. గతంలో రిలయన్స్ కంపెనీ మన సహజవాయువును గుజరాత్‌కు తరలించుకుపోతుంటే ముందుగా ప్రశ్నించింది సీపీఐ అని, ఆ పోరాటంలో సురవరం సుధాకరరెడ్డి కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. వామపక్ష పార్టీలు బలంగా ఉంటే ప్రజల సమస్యలు అంత త్వరగా పరిష్కారం అవుతాయని, భావి భవిష్యత్తు ఎర్రజండాదేనని తెలిపారు. చంద్ర రాజేశ్వరరావు తర్వాత సీపీఐ జాతీయ పగ్గాలు చేపట్టిన తెలుగు నేత సురవరం సుధాకర్ రెడ్డిని, తాను చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చి, భావి తరాలకు ఆయన స్ఫూర్తిగా నిలిచారని వెల్లడించారు.

**విప్లవ అగ్ని సురవరం :** కొమ్మాలపాటి శ్రీధర్. టీడీపీ జిల్లా అధ్యక్షుడు

సభలో మరో ముఖ అతిథిగా హాజరైన టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ తాను కమ్యునిస్టు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తని వెల్లడించారు. తాను విద్యార్థి దశలో ఏఐఎస్ఎఫ్‌లో పనిచేశారని పేర్కొన్నారు. ఎర్రజండా చూసినా, విప్లవ గీతం విన్నా పాత రోజులు గుర్తుకు వస్తాయన్నారు. పార్టీ కోసం, ప్రజల కోసం, జీవితపు చివరాంకం వరకు పోరాడిన వ్యక్తి సురవరం సుధాకరరెడ్డి అని, సురవరం ఎగిసిపడే విప్లవ అగ్ని అని అభివర్ణించారు. నిబద్ధతతో పార్టీ కోసం, లక్ష సాధన కోసం నిలిచిన సురవరం ఆశయాల సాధనకు కృషి చేద్దామని పిలుపు నిచ్చారు.

**వామపక్షాల ఐక్యత అత్యవసరం:**

గుంటూరు విజయకుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి

వామపక్షాల ఐక్యత అత్యవసరమని సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. సురవరం జీవితపు చరమాంకరం వరకు వామపక్షాల ఐక్యత కోసం పాటుపడ్డారని తెలిపారు. సురవరం నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తర్వాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు.ఆయన ఆశయాల సాధన కోసం ప్రతిన పూనుదామని , ఐక్య ఉద్యమాలు నిర్మించి ప్రజలకు బాసటగా నిలుద్దామన్నారు.

నేను కమ్యునిస్టునే...డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎమ్మెల్యే

తన కుటుంబ నేపథ్యం అంతా కమ్యూనిస్టు పార్టీలో ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చెప్పారు. టీడీపీ ఆవిర్భావం కూడా కమ్యునిస్టు పార్టీ సిద్ధాంతాలతో ముడిపడి ఉందని వెల్లడించారు. అనేక సమస్యలు కమ్యునిస్టుల వల్ల తన దృష్టికి వస్తాయని తెలిపారు. గతంలో టీడీపీతో కలసి కమ్యునిస్టు పనిచేశారని, అనేక ప్రజా సంక్షేమపథకాలు అమలు అయ్యాయని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ కలసి పనిచేయాల్సి వచ్చే అవకాశం వస్తే తాను వారికి తోడుగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీల అతీతంగా అందరూ అభిమానించే నాయకుడు సురవరం సుధాకరరెడ్డిని, ఆయన ఆశయాల సాధన కోసం పాటుపడాలని సూచించారు.

కొత్త తరాలకు మార్గదర్శకం...ఎ మారుతీవరప్రసాద్, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి

తనకు సురవరం సుధాకరరెడ్డి వ్యక్తిగతంగా పరిచయం ఉండేదని సభకు అధ్యక్షత వహించిన సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ చెప్పారు. అనేక సందర్భాలలో ఆయన అందించిన సలహాలు, సూచనలు పార్టీ నిర్మాణంలో ఉపయోగపడ్డాయని తెలిపారు. జాతీయ స్థాయిలో ఆయన ప్రసంగాలు మేధావులను ఆకట్టుకోవడమే కాకుండా, ఆయన ఆలోచనలు కొత్త తరాలకు మార్గదర్శమని అన్నారు.సురవరం నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తర్వాత కాలంలో రాజకీయాల్లో మహానేతలుగా ఎదిగారని వెల్లడించారు.

సీపీఐ రాష్ట్ర నాయకులు వై చెంచయ్య మాట్లాడుతూ విద్యార్థి, యువజన ఉద్యమాలకు సురవరం దిక్సూచి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చయ్య, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ బృందం ఆలపించిన విప్లవ గేయాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ పరిషత్ చైర్మన్ గోరుగుండయ్య కోటేశ్వరరావు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు కాసా రాంబాబు, షేక్ హుస్సేన్, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాసర్‌జీ, సంఘ మాజీ నాయకులు వరదయ్య, ఏవైఎఎఫ్ నాయకులు మహంకాళి సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాటి సైదా, ఎస్టీయూ నాయకులు జోసఫ్ సుధీర్, బీజేపీ నాయకులు రంగిశెట్టి రామ కృష్ణ, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రమణ్యం, జనసేన నాయకులు ప్రసాద్, ఎం సీపీఐ నాయకులు సైదా, పీడీఎం నాయకులు నల్లపాటి రామారావు, కులనిర్మూలన సమితి నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆసిస్ట్ సంస్థ ద్వారా మంచినీటి వసతి కల్పిస్తాం.

**పుల్లల చెరువు,సెప్టెంబర్ 15 జనసముద్రం.**

ఆసిస్ట్ సంస్థ ద్వారా గారపెంట చెంచులకు మంచి నీటి వసతి కల్పిస్తామని పుల్లల చెరువు ఏరియా కోఆర్డినేటర్ఏ.శ్రీనివాసరావు అన్నారు.

మండలంలోని గారపెంట చెంచుగూడెం లో ఆసిస్ట్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఉచిత మొబైల్ ఆధార్ క్యాంపు ను స్థానిక ఆశ్రమ పాఠశాల వద్ద ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, చెంచు గిరిజనులకు బోర్ వెల్ వేయించడం,రిపేర్ ఉన్న వాటిని బాగుచేయించడం, గూడెలలో మంచినీటి ట్యాంకులుకట్టించిమంచినీటివసతి కల్పిస్తామన్నారు. అలాగే పంట భూమి ఉన్నవారికి ఉచితంగా మొక్కలను పంపిణీ చేసి వారి వ్యవసాయాభివృద్ధికి ఆసిస్ట్ సంస్థ ద్వారా తోడ్పడుతామన్నారు.పిఎంయూ ఏపీఐవో మధుసూదనరావు మాట్లాడుతూ, గ్రామంలో ఆధార్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి పుట్టిన తేదీ సర్టిఫికెట్స్ లేకపోతే డొమైసిల్ సర్టిఫికెట్స్,,ఆధార్ లేనివారికి ఆధార్ న్యూ ఎన్రోల్మెంట్ చేయించడం జరుగుతుందన్నారు.





కొత్త రేషన్ కార్డులు,ఓటు కార్డులు,ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు,బ్యాంక్ ఖాతాలు,అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం లాంటి పథకాల ను చెంచు గిరిజనులు లబ్ది పొందేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.ఇప్పటివరకు 30 కొత్త ఆధార్ కార్డులు,,45 వివిధ రకాల ఆధార్ అప్లేట్ సేవలను అందించామన్నారు.

చెంచులందరి కొత్త ఆధార్,అందరికి అప్లేట్ సర్వీసులు పూర్తి అయ్యేవరకు ఆధార్ క్యాంపు నిర్వహిస్తామన్నారు.వివిధ రకాల కార్డుల్లో పేరు లేనివారికి పేర్లు చేర్పించడం జరుగుతుందని,ఆధార్ కార్డులను ప్రింట్ చేసి లామినేషన్ కూడా చేసి ఉచితంగా అందిస్తామన్నారు.పాఠశాల హెచ్ఎమ్ వెంకట రమణ మాట్లాడుతూ, గూడెంలో బాల్య వివాహాలను నిర్మూలించామని,ప్రజలలో చైతన్యం కలిగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు ఫీల్డ్ కోఆర్డినేటర్ హనుమంతరావు వైపాలెంఫీల్డ్‌కోఆర్డినేటర్దారా.వెంకట్రావు,కమ్యూని టీ ఆర్గనైజర్స్ ఎన్. రాజ్యలక్ష్మి,కె.శామ్యూల్, పి.పొలయ్య,వెంకటేశం, బాల లక్ష్మీ బాయి,గ్రామ సర్పంచ్ తాటి.లక్ష్మీ,ఐటిడిఎ,పొదుపు సభ్యులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలను, ప్రజా సమస్యల , మహిళల భద్రతను పాటు సైబర్ నేరాలను నియంత్రించడమే ప్రధాన లక్ష్యం: జిల్లా నూతన ఎస్పి విద్యాసాగర్ నాయుడు

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్.15.మచిలీపట్నం ప్రతినిధి.**

శాంతిభద్రతలను పరిరక్షించడంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో, మహిళల భద్రతను పెంచడంతో పాటు సైబర్ నేరాలను నియంత్రించడమే ప్రధాన లక్ష్యం: జిల్లా నూతన ఎస్పి విద్యాసాగర్ నాయుడులి

ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మీడియాతో మాట్లాడిన విద్యాసాగర్ నాయుడు.

మీడియా సమావేశంలో ఎస్పీ విద్యాసాగర్ కామెంట్స్

గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాలను జిల్లాలోకి ప్రవేశించకుండా ఉక్కు పాదం మోపుతాం.

మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడంలో ప్రత్యేక పాత్రను పోషిస్తా.

సిబ్బంది సంక్షేమం లో రాజీ పడేది లేదు.

వారి సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి.

ఎంతో ప్రఖ్యాత చరిత్ర కలిగిన కృష్ణాజిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉంది.

ప్రజా సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను అనుసరించి విధి నిర్వహణ కనపరుస్తా.

ప్రత్యేకంగా మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

జిల్లాను నేర రహితంగా తీర్చిదిద్దేందుకు సిబ్బందిని ఎల్లవేళలా అప్రమత్తం చేస్తాను.

సిబ్బంది సమస్యల పరిష్కారం లో ఎల్లవేళలా ముందు ఉంటా...



24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ సేవలు అందిస్తా.

?చిన్నారులు, వృద్ధులకు, మహిళలకు రక్షణ కల్పనలో ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

శాంతిభద్రతల పరిరక్షణలో స్థాయి భేదం చూపించకుండా అందరితో కలిసి పనిచేస్తాను.,

సమస్యలపై జిల్లా ప్రజలు నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చు.

చట్టాన్ని ఉల్లంఘించి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం దిశగా కార్యాచరణ ఉంటుంది

# మద్దిరేవుల గ్రామంలో ప్రతి పల్లెలో వీధి లైట్లు పునరుద్ధరణ



**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లి, జిఎంఆర్ కాలనీ, మార్లవాండ్ల పల్లి,అప్పల రాజు గారి పల్లి, నెహ్రూ నగర్,రెడ్డివారిపల్లి, సింగరాజుగారిపల్లి, బిల్డింగ్ మాదిగ పల్లి, మాలపల్లి, ఎగువ మాదిగ పల్లి, దిగువ హరిజనవాడ ,కొత్త హరిజనవాడలలో ఈరోజు వీధిలైట్లను రిపేరు పనులు, కొత్త. లైట్లు వేయడం జరిగింది. గ్రామంలో వీధి లైట్లు ను సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ, సెక్రటరీ రజనీష్ రెడ్డి దగ్గరుండి వేయించడం జరిగింది కాలిపోయిన లైట్లు వెలగడం, కొత్త లైట్లు అన్ని బిగించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# 2025 డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ గా మెరిసిన రామాంజులు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**

సోమవారం విడుదలైన 2025 డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ కు ఎంపికైన తిరుపతి రామాంజులు లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం వడ్డేపల్లి గ్రామ నివాసి తిరుపతి రామంజుల నిరుపేద కుటుంబంలో జన్మించి బాగా చదువుకుని 2013నుంచిఎంఈఓఆఫీసులోసిఆర్పి గా పనిచేస్తున్నాడు 2025 డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి సిఆర్పి గా విధులు నిర్వహిస్తూ సెలవు దినాలు ఖాళీ సమయాల్లో బాగా కష్టపడి చదివి స్కూల్ అసిస్టెంట్ మ్యాస్ విభాగంలో ఉద్యోగాన్ని సంపాదించాడు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు రామాంజులకు సోషల్ మీడియా ద్వారా, కొందరు ఫోన్ చేసి, అభినందనలు..తెలియజేస్తున్నారు.



# ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి కి ఘనంగా సన్మానం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**

ఏపీఐఐసీ డైరెక్టర్ గా నియమితులైన శ్రీ కొండా భాస్కర్ రెడ్డి ని పెద్ద రెడ్డియ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు లక్కిరెడ్డిపల్లె టౌన్ కు చెందిన టీడీపీ నాయకులు అటవీశాఖ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్యతో కలిసి మండల బి. సి. మైనారిటీ నాయకులు విజయభాస్కర్,మహమ్మద్ రఫి, సాదుల్లా, రవి ఆచారి,అరీఫుల్ల బడుగు వాసు ముక్తియార్ భాస్కర్ రెడ్డి మొదలగువారు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసారు.

ఈకార్యక్రమంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి,దేవప్రకాష్ రెడ్డిమొదగువారు పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, యువనాయకులు లోకేష్ బాబు కి, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి,సోదరులుమండిపల్లిలక్ష్మి ప్రసాద్ రెడ్డి,మౌర్యరెడ్డి,మరియు మండిపల్లి కుటుంబసభ్యులకు, కృతజ్ఞతలు తెలియచేసారు.

# వైభవ్ హెూండా షోరూమ్ లో నూతనంగా లాంచ్ చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. క్రాంతి కుమార్ షో రూమ్ యజమాని గొల్ల.సాయి కిరణ్ తో

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 15**

చింతలపూడి: మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పొల్యూషన్ కంట్రోల్ చేస్తూ కొత్త వాహనాలను పలు కంపెనీలు తయారు చేస్తున్నారని చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.క్రాంతి కుమార్ అన్నారు.

చింతలపూడి లోని వైభవ్ హెూండా షోరూమ్ లో కంపెనీ నూతనంగా లాంచ్ చేసిన షైన్ 100 DXద్విచక్ర వాహనాన్ని షో రూమ్ యజమాని గొల్ల.సాయి కిరణ్ తో కలిసి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వారికే కాకుండా అన్ని వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని విధాలుగా ఉపయోగ పడుతూ ఎక్కువ మైలేజీ ఇచ్చే వాహనం అని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. డౌన్ పేమెంట్ రూ. 5,999 లు చెల్లించి వాహనాన్ని పొందవచ్చని గొల్ల సాయి కిరణ్ తెలియజేశారు. పూర్తి వివరాలకు 9603552345 హెూండా షోరూంలో సంప్రదించాలని కోరారు.





# మదనపల్లె మరియు తంబళ్లపల్లె లో రెండు ఫోక్సో కేసులు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, సెప్టెంబర్ 15:**

అన్నమయ్య జిల్లాలో రెండు అమానుష ఘటనలు చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. మదనపల్లె మండలంలోని ఓ గ్రామంలో 8వ తరగతి చదువుతున్న 15ఏళ్ల బాలిక ఊరికి సమీపంలోని తన వ్యవసాయ బోరు వద్ద ఒంటరిగా ఉండగా, అదే ఊరికి చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ నరసింహులు విద్యార్థినిపై అత్యాచారం కు వడిగట్టాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో తాలుక సీఐ కళా వెంకటరమణ పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే మరో సంఘటన తంబళ్లపల్లె మండలంలో సోమవారం జరిగింది. ఓ గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలికపై అదే ఊరికి చెందిన 12 ఏళ్ల బాలుడు లైంగిక దాడికి పాల్పడడంతో, బాలిక కుటుంబీకుల ఫిర్యాదు పై తంబళ్లపల్లి ఎస్సై ఉమా మహేశ్వర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# బడి తోటను సిద్ధం చేస్తున్న ప్రధాన ఉపాధ్యాయులు.





**కుందుర్పి, సెప్టెంబర్ , 15, జనసముద్రం:**
మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం తల్లి తండ్రుల కమిటీ ఛైర్మెన్, చిరంజీవి ఆర్థిక సౌజన్యంతో బడి తోటను సిద్ధం చేస్తున్నారు. తద్వారా ట్రాక్టర్ వాహనమైన యంత్రంతో పాఠశాల ప్రాంగణంలో మడకలను తోలి పోలాన్ని దుక్కి దున్నేలా వ్యవసాయ పనులను చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు మంజూరయ్యా అన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విశాలంగా స్థలం ఉన్నందున కూరగాయల పండిన పండించడానికి ఈ కార్యక్రమం బడి తోట చాలా చక్కగా దోహదపడు తుందన్నారు. ఈ బడి తోట కార్యక్రమంలో పేద రకాల కూరగాయల చెట్లను పెంపకం చేపడతామన్నారు.
ఈ క్రమంలోనేఈకార్యక్రమంలో ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు,బి.సి, తిమ్మప్ప , ఉపాధ్యాయులు లక్ష్మన్న,రేణుకమ్మ,జయశ్రీ,సుగుణ,జయలక్ష్మి,వీరితోపాటు గ్రామప్రజలు,యస్,యం,సి,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం న్యూస్**
ప్రయివేటు వైద్యశాలలో చికిత్స పొందిన రోగులకు యార్లగడ్డ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను ఎమ్మెల్యే యార్లగడ్డవెంకట్రావు పంపిణీ చేశారు.
నియోజకవర్గంలోని గన్నవరం మండలంలోని 27 మంది లబ్ధిదారులకు రూ. 14.48 లక్షలు, విజయవాడ రూరల్ మండలంలోని37మందికిరూ.19.42లక్షలు, బాపులపాడు మండలంలోని 22 మందికి రూ. 9.83లక్షలు, ఉంగుటూరు మండలంలోని 11 మందికి 5.43 లక్షలు వెరసి మొత్తం 97 మందికి రూ.49.27 లక్షల విలువ చేసే చెక్కులను సోమవారం రాత్రి గన్నవరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట్రావ్ రోగుల కుటుంబ సభ్యులకుఅందచేశారు.
సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గన్నవరం నియోజకవర్గంలో ఎక్కువమందికి సాయం అందించినట్లు చెప్పారు.
ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద రోగులకు



ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, టిడిపి మండల అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరరావు, గొడ్డళ్ల చిన్న రామారావు, నాయకులు కోటగిరి వరప్రసాద్, కాసర్నేని రంగబాబు, రేవంత్, అర్నేపల్లి సూరిబాబు, జాస్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మదన్మోహన్ సూచనలతో షఫీ నాయక్ ఆధ్వర్యంలో సజ్జలు 50 కేజీలు 1500





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**
అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి రైతుల మేలు చేయాలని ఉద్దేశంతో ఇప్పటికే తన సొంత నిధులతో నాలుగు రోజులపాటు జెసిపి తో రాళ్లను తొలగించడం నిరుపయోగంగా ఉన్నటువంటి మార్కెట్ యార్డ్ భూభాగాన్ని చదును చేయడం వంటి కార్యక్రమాలు నాయక్ నిర్వహించాడు ఇప్పుడు ప్రజలకు రైతులు పండించిన సజ్జలను ప్రజలకు 50 కేజీల మూటను 1500 తో 40 క్వింటాళ్ల వరకు మంగళవారం మధ్యాహ్నంనుంచిమార్కెట్ యార్డు నందు అందుబాటులో ఉంటాయని ఆయన తెలియజేశాడు ఇవే కాకుండా చిరుధాన్యాలు ఎవరైనా రైతులు ఉంటే గిట్టుబాటు ధర కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చాడు బయట మార్కెట్లో సజ్జలు కేజీ ?40 పైన అమ్ముతున్నారని ఇక్కడ అప్పురూపాయలతోనే దొరుకుతాయని తెలియజేశారు

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం
# ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా భీమా నాయక్ నియామకం

- పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా వెంకటేష్ నాయక్ ఎన్నిక
- అభినందనలు తెలిపిన పలువురు బంజారా సేవా సంఘం నాయకులు

**జనసముద్రంన్యూస్, విజయపురిసౌత్, సెప్టెంబర్ 15**
ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మాచర్ల మండలం చింతలతండా గ్రామానికి చెందిన రమావత్ భీమా నాయక్, పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తాళ్లపల్లి గ్రామానికి చెందిన బాణావత్ వెంకటేష్ నాయక్ లు గుంటూరు పోలీస్ కళ్యాణ మండపం నందు ఆదివారం జరిగిన ఎన్నికలో ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు బాణావత్ చక్రి నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు టీసి రాథోడ్, అడిషనల్ డీజీపీ రిటైర్డ్ డీటి నాయక్, ఐజీపీ రిటైర్డ్ కొర్ర జగన్నాథరావు నాయక్, ఐఆర్ఎస్ రిటైర్డ్ స్వామి నాయక్, రిటైర్డ్ ఎస్పీ రవీంద్రా నాయక్, డాక్టర్ లక్ష్మానాయక్, రిటైర్డ్ ఎస్పీ చాంద్ నాయక్, డాక్టర్ బాలాజీ నాయక్, మాజీ ట్రైకార్ చైర్మన్, తెదేపా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారు నాయక్, ఐఏఎస్ చిన్న రాముడు నాయక్, బి.వి.రావులు హాజరయ్యారు.



ఈ సందర్భంగా సోమవారం విజయపురిసౌత్ లో మీడియాతో భీమా నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ వారి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన సంఘం పెద్దలకు, శ్రేయోభిలాషులకు, తోటి సంఘీయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ వెంకటేష్ నాయక్, పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# 13 ఏళ్ల బాలిక కనపడుటలేదు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, చౌడేపల్లి, సెప్టెంబర్ 15:-**
చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం, ఆమినిగుంట పంచాయతీ, బూరగపల్లి గ్రామంలో నివసిస్తున్న కే సురేష్ అను వ్యక్తి యొక్క కుమార్తె మైనర్ అమ్మాయి అయిన కే దివ్యశ్రీ, వయసు 13 సంవత్సరాలు, 10-09-2025 వ తేదీ మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో గ్రామంలోని ఆమె ఇంటి వద్ద నుండి ఇంటిలో వారికి చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. ఇంతవరకు ఆమె ఆచూకీ లభించలేదు. కావున 15-09-2025వ తేదీ చౌడేపల్లి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 83 / 2025 గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. కావున తప్పిపోయిన బాలిక ఆచూకీ తెలిసిన వారు చౌడేపల్లి పోలీసులకు సమాచారం అందించగలరు.
సబ్ ఇన్స్పెక్టర్ చౌడేపల్లి మొబైల్ నెంబర్- 9440900698 మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ పుంగనూరు రూరల్ సర్కిల్ మొబైల్ నెంబర్-9440900698.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ కి సన్మానం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 15 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల లో సోమవారం నాడు ద్వారక రెసిడెన్సీ లో జాతీయ ఇంజనీర్స్ డే సందర్భంగా మండలంలో7 గురు ఇంజనీర్స్ కి ద్వారకాతిరుమల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం ఎంతో ఘనంగా ఏర్పాటు చేశారు. సత్కర గ్రహీతలు
1. నార్ల కాశీనాథం మైనింగ్ ఇంజనీర్, 2. గంట సోమేశ్వరరావు, ఏపీ ఈ పి డి సి ఎల్ ఇంజనీర్, 3. ఎన్ .రాజేంద్రప్రసాద్ అసిస్టెంట్ ఇంజనీర్ రూరల్ వాటర్ సప్లై అండ్ శానిటేషన్,4. వెంకటేశ్వరరావు అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్, 5. అందుగుల ప్రవీణ్ కుమార్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వర్కింగ్, 6. జి శిరీష ఇంజనీరింగ్ అసిస్టెంట్, 7. సతీష్ ఏఈ ఇరిగేషన్ ,వీరికి లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మీ రమణ , సెక్రటరీ ముళ్ళపూడి బాల శ్రీనివాస, ట్రెజర్వైరవి భాస్కర్ కలిసి ముందుగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేశారు.
అనంతరం లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు మొగతడకల లక్ష్మీరమణమాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు .ఈరోజు హైదరాబాదులోని సాగు, త్రాగు నీరుతో సుఖశాంతులతో ఉంది అంటే అది మోక్షగుండం విశ్వేశ్వర పుణ్యమే అని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెస్సార్ ట్రస్ట్ అధినేత మొగతడకల శ్రీనివాసరావు మాట్లాడుతూ 1955 భారతరత్న పురస్కారాన్ని ఇచ్చి ఆయనకు గౌరవించింది. సెప్టెంబర్ 15న ఆయన పుట్టినరోజును జాతీయ ఇంజనీర్స్ డే గా భారత గవర్నమెంటు ప్రకటించింది అని అన్నారు. అనంతరం ఇంజనీర్స్ కి శాలువా



కప్పి సత్కరించి లైన్స్ క్లబ్ మెమొంటోలను అందజేశారు. ఇంజనీర్స్ మాట్లాడుతూ మమ్మల్ని ఇన్ని సంవత్సరాల్లోనే ఏ ఒక్కరు ఎవరు గుర్తించలేదు మీ లైన్స్ క్లబ్ గుర్తించి మమ్మల్ని ఇలా సన్మానం చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మెంబర్స్, ఇంజనీర్స్,నాయకులు,ప్రముఖులుతదితరులున్నారు.

# నీట్ పి జీ 2025 లో జాతీయ స్థాయిలో 202 వ ర్యాంక్ సాధించిన డాక్టర్ అన్విత పుట్టగుంట

**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం న్యూస్: సెప్టెంబర్ 15**
విశ్వహిందూ పరిషత్ (వీహెచ్పీ) జాతీయ ట్రస్టీ, ప్రముఖ పారిశ్రామికవేత్త, డాక్టర్ పుట్టగుంట వెంకట సతీష్ కుమార్ కుమార్తె డాక్టర్ అన్విత పుట్టగుంట ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో జరిగిన పీజీ నీట్ - 2025 ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో మొదటి ప్రయత్నంలోనే 202 వ ర్యాంకు సాధించి ఔరా అనిపించింది.
ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కంకిపాడులోని అయాన్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ




అభినందన వేడుకలో పలువురు ప్రముఖులు అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని)విజయవాడతూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ , జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ గద్దె అనురాధ ,మాజీ ఎంపి లు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, ప్రముఖ డాక్టర్లు, ఐ ఎ యస్ , ఐ పి ఎస్ అధికారులు , పారిశ్రామిక వేత్తలు, న్యాయవాదులు, సినీ ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు, లయన్స్ నాయకులు సభ్యులు, పుట్టగుంట స్నేహితులు , సన్నిహితులు, వివిధ పార్టీల నాయకులు, పుట్టగుంట కుటుంబాల బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ అన్విత కు శుభాకాంక్షలు తెలిపారు.

# బొమ్మిళ్ళ గంగయ్య 2, వ వర్ధంతి ,భారీ అన్నదానం
# జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం లో

**రైల్వే కోడూరు జన సముద్రం, న్యూస్ సెప్టెంబర్ 15**
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం సింగనవారిపల్లె వాస్తవ్యులు కీర్తిశేషులు బొమ్మిళ్ళ గంగయ్య 2, వ వర్ధంతి మరియు మహాలయ పక్షం రోజులు సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు15/09/2025 న సోమవారం
భారీ అన్నదానం జరిపించినారు
కార్యనిర్వాహకులుపంతగాని. పెంచలయ్య, పంతగాని. లత,వీర బత్తిన మంజుల,కుమార్తెలు లతా,మంజుల,అల్లుళు పంతగానిపంతగాని .సుబ్బయ్య మనవళ్లు-వీరబత్తిన హరికృష్ణ, పంతగాని నందకిషోర్, మనవరాలు-పంతగాని నాగలక్ష్మి, వీరబత్తిన నందిని, వీరబత్తిన. పల్లవి కుటుంబ సమేతంగా ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కా వారి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఉదయం, మధ్యాహ్నం , రాత్రి,భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్, భగవద్గీత బోధకులు విజయభారతి రెడ్డి, అందరి పరిశుభ్రత ఆరోగ్యం ప్రత్యేక మోటివేషన్ ఆర్గనైజర్ శ్రీరాములు, హెల్త్ చెకప్ ఆఫీసర్ విశ్రాంత కమ్యూనిటీ మెడికల్ ఆఫీసర్ లక్ష్మీకర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో భారీ అన్నదానం జరిపించారు.
ఇలాగే ప్రతి ఒక్కరూ మహాలయ పక్షం రోజులు సందర్భంగా పితృదేవతలు భూమి పైన సంచరిస్తున్న రోజులు సందర్భంగా అద్భుత అన్నదానం జరిపించు అవకాశం ప్రతి ఒక్కరికి కలదని ఆశ్రమం లో అన్నదానం జరిపించదలచిన వారు క్రింది ఫోన్



నెంబర్లను సంప్రదించి జరిపించుగొప్ప అవకాశం కలదని ఆశ్రమం బృందం తెలిపారు.
**9703105755,9030068619,7382868619,7893603901,8501005384,9440883354.**

# ఓజోన్ పొరను పరిరక్షించుకుందాం!
# గ్రీన్ ఆక్సిజన్ మ్యాన్ డాక్టర్ పులుసం సాంబయ్య




**జనసముద్రం న్యూస్ కొత్తగూడ (సెప్టెంబర్ 15 2025)**
సెప్టెంబర్:16 న అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం ఈ సందర్భంగా గ్రీన్ ఆక్సిజన్ మ్యాన్, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మీడియాతో మాట్లాడుతూ నేటి ఆధునిక మానవుడు తన స్వార్థ పూరిత, అనాలోచిత నిర్ణయాలతో ప్రకృతిని నాశనం చేయడం వల్ల పర్యావరణ సమతుల్యతదెబ్బతినిఓజోన్ లేయర్ పలుచబడి రంధ్రాలు పడే అవకాశం ఉంది. అసలు ఈ ఓజోన్ పొర ఏమిటి అని ఒకసారి చూసినట్లయితే సూర్యునికి, భూమికి మధ్యన ఒక రక్షణ కవచంగా ఉండే ఈ పొరనే ఓజోన్ పొర అంటారు. అది మానవాళికి, సమస్త జీవకోటికి చేసే మేలు ఏమిటంటే సూర్యుని నుండి వచ్చే అతి ప్రమాదకరమైన అతినీల లోహిత కిరణాలను ప్యూరి పై చేసి మేలుకరమైన, ఆరోగ్యాకరమైనకిరణాలను మనకు అందిస్తున్నాయి. మానవాళి ఉపయోగించే మోటార్ వెహికల్స్, ఫ్యాక్టరీస్ నుండి విలువడే విషవాయువులు మరియు ముఖ్యంగా ఏ సీలు, రిఫ్రీజీరేటర్లను విపరీతంగా వాడడం వలన వాటి నుండి విలువడే క్లోరో ఫ్లోరో కార్బన్స్ వలన, పరిశ్రమల నుండి వెలువడే విష వాయువుల వల్ల ఓజోన్ లేయర్ పలుచబడి చిల్లులు పడడం వలన యు వి రేస్ డైరెక్ట్ గా భూమి పై పడి వేడి ఉష్ణ గ్రతలు వి పరీతంగా పెరగడం వల్ల అంటార్కాటికా లోని మంచు ఖండాలు కరిగి సముద్రంలో కలువడం వలన సముద్రమట్టం పెరిగి నేల తగ్గుతుంది, విష వాయువుల వల్ల రోగాలు, జబ్బులు పెరిగి ఆయుష్షు తగ్గిపోతుంది అలాగే మానవాళికి స్కిన్ కాన్సర్, కంటి చూపు మందగించడం, ఆక్సిజన్ తగ్గడం వలన శ్వాసకోశ వ్యాధులు, వర్షాలు తగ్గిపోవడం వల్ల పంట పొలాలు ఎండిపోవడం, అడవులు అంతరించి పోవడం వలన భూమి అగ్ని గోళంగా మారడం లాంటి సమస్యలు ఏర్పడుతాయి కావున ప్రతి ఒక్కరు పర్యావరణ సమతుల్యత కొరకు పాటుపడి సమస్త జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన భాద్యత అందరి పైన ఉంది అని అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఆక్సిజన్ మ్యాన్, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య తెలియ జేశారు.

# అర్జీదారుల నుండి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి
## సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిణి కుష్బూ గుప్త



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**
ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుండి వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ప్రాజెక్టు అధికారి చాంబర్ లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.
ఆదిలాబాద్ మండలం మావలా గ్రామానికి చెందిన గోదావరి తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మండలం భూసిమెట గ్రామానికి గ్రామస్తులు చెందిన తమ గ్రామానికి సి సి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సోనాల మండలం మహదుగూడ గ్రామానికి చెందిన రాము తనకు సోలార్ ఇపించమని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఉట్నూర్ మండలం చప్రాల గ్రామానికి చెందిన తమ గ్రామానికి అంగన్వాడీ సెంటర్ మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈకార్యక్రమంలోసంబంధితఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్వాధీనం

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కరెంటు,నీళ్లు,డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలి
- ఎమ్మార్వో,ఎంపిడిఓ ఆఫీసుల ముందు ధర్నా
- ఎమ్మెల్యే మాటలకే పరిమితం కాకుండా పనులు చేపట్టుటకు చర్యలు తీసుకోవాలి
- 30 ఇండ్లను అర్హులైన నిరుపేదలకే కేటాయించాలి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి





**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.15)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో 9 ఏళ్ల క్రితం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కరెంటు,నీళ్లు,డ్రైనేజీ తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలని,ఎమ్మెల్యే మాటలకే పరిమితం కాకుండా పనులు చేపట్టుటకు చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు.
సోమవారం రోజున కొండమడుగు గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కంప చెట్లు సాప్ చేస్తూ తాళాలు లేని నాలుగు నాలుగిండ్లు స్వాధీనం చేసుకొని ప్రతి ఇంటికి ఎర్రజెండా కట్టి నిరసన తెలిపి అక్కడనుండి ఎమ్మార్వో ఆఫీస్ కు బయలుదేరి ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం ఎంపిడిఓ ఆఫీస్ కి వెళ్లి అక్కడ ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన 30 మంది లబ్ధిదారుల లిస్టు పారదర్శకంగా ఉండాలని, అర్హులైన నిరుపేదలకు మాత్రమే కేటాయించాలని అన్నారు.అట్టి లిస్టు గ్రామసభలో పేదల సమక్షంలో లిస్ట్ ఫైనల్ చేయాలని డిమాండ్ చేశారు.గ్రామ సభలో దరఖాస్తు పెట్టుకున్న మిగతా 100 మందికి పైగా ఉన్న నిరుపేదలకు గ్రామంలోని సర్వేనెం. 120 లోని 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాలకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,సీనియర్నాయకులుఎరుకలిబిక్షపతి,శివగళ్ల పాండు,సుధ,అరుణ జ్యోతి,మీసాల వరలక్ష్మి, చొప్పరి లావణ్య,మంద మంగమ్మ,పాశం బుచ్చమ్మ, బత్యంకాసిం,బండారిరాము,అశోక్,జిన్నవెంకటేశం, చంద్రశేఖర్,సురేష్,వాకిటి అంజమ్మ,రాంపల్లి లలిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు అమరులకు జోహార్లు.



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**

జన్నారం మండల పరిధిలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వీరులకు సిపిఎం జిల్లా నాయకులు జోహార్లు అర్పించారు.
కామ్రేడ్సంకేరవిసిపిఎంజిల్లాకార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి కోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగినదని,అట్టి పోరాటంలో స్త్రీలు పురుషులు సమానంగాపోరాటంచేశారని,కుల మతాలకతీతంగా అ నిచివేతకు,దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి అప్పటి భూస్వాముల, జాగీర్దార్ల భూములు తీసుకొని 10 లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ప్రజలకు పంచడం జరిగిందని వివరించారు.
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎటువంటి సంబంధం లేని బిజెపి,ఆర్ ఎస్ ఎస్ చరిత్రను వక్రీకరిస్తూ హిందూ ముస్లింల వివాదంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. పోరాటాలపై తప్పుడు వక్రీకరణలు చేస్తే ప్రజలు తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు.
ఈకార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కే అశోక్, మండల నాయకులు కే లింగన్న, కె బుచ్చయ్య, ఎం జయ, ఏ లక్ష్మణ్,డి రాజన్న, ఎస్కే అబ్దుల్లా, యశోద, జి రాజన్న, సువర్ణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**




మహబూబాబాద్తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో కి వినతి పత్రం అందజేయడం జరిగింది.
2010 సంవత్సరానికి ముందు ఉద్యోగంలో ప్రవేశించిన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తపస్ మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రధానమంత్రికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. కొద్ది రోజులుగా ఉపాధ్యాయ లోకాన్ని ఆలోచింప చేస్తున్న అంశము టెట్ పరీక్ష పై దేశ అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు దాని ప్రకారం తీర్పు ఇచ్చిన నాటికి 5 సంవత్సరం ల కన్నా ఎక్కువ సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులు తమ క్యాడర్ లో అవసరమైన టెట్ పరీక్ష క్వాలిఫై అయి ఉండాలి. కాని 2010 సంవత్సరం నకు ముందుగా వృత్తి లో ప్రవేశించిన వారికి ఎన్సిటిఈ సంబంధిత పరీక్ష కు మినహాయింపు ఇచ్చింది. కనుక ఎన్సిటి ఈ మార్గదర్శకాల కు అనుగుణంగా అర్హులైన ఉపాధ్యాయుల కు టెట్ పరీక్ష నుండి ఉపశమనం కలిగేలా అత్యున్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పు పై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మేలు చేయాలని ఈ అనగా 15.09.2025 న రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని జిల్లా కలెక్టర్ ల ద్వారా అఖిల భారత రాష్ట్రయ శైక్షిక్ మహా సంఘ్ అనుబంధ సంఘాలు తెలంగాణ నుండి తపస్ ప్రధానమంత్రి కి మెమోరాండం ఇవ్వడం జరిగిందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జంజిరాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ తెలిపారు.
ఈకార్యక్రమంలోచిన్న గూడూరు గూడూరు మండల అధ్యక్షులు కొలిశెట్టి నాగేశ్వరరావు, కొరివి మండల ప్రధాన కార్యదర్శి కందగట్ల వెంకటేశ్వర్లు, సాంబశివ మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా కేతావత్ వెంకటేశ్వర్లు నియామకం






**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 15**

అల్ ఇండియా బంజారా సేవా సంఘము పల్నాడు జిల్లా వైస్ ప్రసిడెంట్ గా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని కొత్త పుల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కేతావత్ వెంకటేశ్వర్లు నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ,డైరెక్టర్లను సన్మానించిన చైర్మన్ షఫీ నాయక్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**

లక్కిరెడ్డిపల్లి మండలం మార్కెట్ యార్డ్ చైర్మన్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎస్ ఎం డి సెపినాయక్ ఆయన టీం ను సన్మానించాడు
సెక్రటరీ సి రమణమ్మ వైస్ చైర్మన్ సి మల్లికార్జున డైరెక్టర్లు రెడ్డమ్మ ఎస్ రాధిక, బిజెపి కృష్ణయ్య, హరి ప్రసాద్ పి మల్లికార్జున, ఏ వేదవతి కృష్ణ నాయక్ ఎం సుజాత ఎం విజయలక్ష్మి టి సాలమ్మ మీరందరినీ మర్యాదపూర్వకంగా శాలువా కప్పి దండలు వేసి స్వీట్లు ఇచ్చి సన్మానించాడు షఫీ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశాడు మీ అందరికి తోడుగా నేనుంటానని మనందరం కలిసి కలసికట్టుగా పని చేద్దామని తెలియజేశాడు.

# గోమారి సుధాకర్ రెడ్డి ని పరామర్శించిన కుంభం



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి పట్టణం లోని స్థానిక పద్మశాలి గార్డెన్ లొ గోమారి సుధాకర్ రెడ్డి గారి తండ్రి గారి అకాల మరణం సందర్భంగా వారి కుటుంబని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమం లొ గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పొత్నాక్ ప్రమోద్ కుమార్ కూర వెంకటేష్ తుమ్మటి పండు నరేష్ తదితరులు పాల్గున్నారు.

# జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్షా సమావేశం జగిత్యాల ఎమ్మెల్యే



**జగిత్యాల సెప్టెంబర్ 15 జనసముద్రం న్యూస్**

జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కలిసి జగిత్యాల పట్టణంలో మిగిలిన డబల్ బెడ్ రూం ఇళ్ల ను లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేసి, నియోజకవర్గ పరిధిలో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి త్వరిత గతిన పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కలసాకారం అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించి,జగిత్యాల నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చించారు.

# కొర్విచెల్మ గ్రామంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం.



**జనసముద్రంన్యూస్:దండేపల్లి, లక్షెట్టిపేట:సెప్టెంబర్ 15:**

దండేపెల్లి మండలం లోని కొర్విచెల్మ గ్రామంలో సోమవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.
ఈ వైద్య శిభిరం లో 70 మందికి స్క్రీనింగ్ చేశామని, అందులోనుండి 40 మందిని లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి 102 వాహనాల్లో తీసుకెళ్ళి ఎక్స్ రే, మరో 30 మందికి తెమడ పరీక్షలు, అలాగే 30 మందికి ఓపీ లో సాధారణ మరియు బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అంజేయడం జరిగిందని అన్నారు.
ఈ కార్యక్రమం లో టీబీ సూపర్ వైజర్ సురేష్ , దండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్ వైజర్ శాంతి కుమారి , ఎంఎల్ హెచ్ పి డాక్టర్ దివిజశ్రీ మరియు ఆశావర్కర్స్ కవిత, పద్మ , జి.కవిత తదితరులు పాల్గొన్నారు.

# ముర్కి కాలువలో పసికందు మృతదేహం, భీమారంలో కలకలం



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15:**

భీమారం గ్రామపంచాయతీ పరిధిలో ని లంబాడి తండ వార్డులో మురికి కాలువలో మగ పసికందు మృతదేహం లభ్యం అవ్వడంతో స్థానికంగా కలకలం సృష్టించింది, భీమారం ఎస్సై కె. శ్వేత మాట్లాడుతూ భీమారం గ్రామపంచాయతీ కార్యదర్శి బాల్నే దేవేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుగా త్వరలో నిందితులను గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని అన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలు అందించి ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**

ఖానాపూర్:- క్యాంపు కార్యాలయం లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు లబ్దిదారులకు అందజేసిన అనంతరం శాంతి నగర్ మరియు దిలావర్పూర్ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ళకి భూమి పూజ చేసి నిర్మాణాలని ప్రారంభించడం జరిగింది.
అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఇల్లు మంజూరు అయినా ప్రతి ఒక్కరు త్వరగా పూర్తిచేయాలనీ,సకాలంలో పూర్తి చేసిన ఇళ్ల ఇనగ్రేషన్ కి నేనే వస్తానని అన్నారు. అలాగే ఇల్లు రాని వారికి మరో విడతలో అందిస్తామని అధైర్యాపడొద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు దశలవారీగా ఇల్లు ఇస్తూనే ఉంటాం అన్నారు. ఇల్లు లేని పేదలు ఉండొద్దు అనేదే మా లక్ష్యం పేర్కొన్నారు.
ఇప్పటికే ప్రభుత్వం వచ్చిన కొద్ది కాలంలోనే 1)ఉచిత కరెంటు 2)ఉచిత బస్సు 3)సన్నబియ్యం 4)కొత్త రేషన్ కార్డ్స్ 5)ఇందిరమ్మ ఇల్లు 6) రైతు రుణమాఫీ 7)రైతు భరోసా 8)గ్యాస్ సిబ్సిడీ 9)10 లక్షల ఆరోగ్య శ్రీ.
ఇలా ప్రభుత్వ ఫలాలు పేదలకు అందించినాము అన్నారు.ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మొద్దని సూచించారు.
ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఐవిఎఫ్ నాయకులు రవీందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.15)జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణానికి చెందిన ఐవీఎఫ్ రాష్ట్ర నాయకులు తాటిపల్లి రవీందర్ జన్మదిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ

వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## మధిర మున్సిపాలిటీ 11వ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోడ గడియారాల పంపిణీ

### డివిజన్ అధ్యక్షుడు మరియు వార్డు ఇంచార్జీ బాధ్యులు మోదుగు బాబు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 15,

మధిర పట్టణంలోని 11 వ డివిజన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి చిత్రపటం ఉన్న గోడ గడియారాలు 11 వ డివిజన్ అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ బాధ్యులు మోదుగు బాబురావు, ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ నాని మాధురి రేడపంగి యేసు దుబాసి యేసు పార్వపు రంజిత్ రోలకంటి రాజేష్ నన్నెపోగు శ్రీను రావూరి దుర్గారావు గద్దల రాజా మొదలగు వారు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బ్యాంకు ప్రారంభోత్సవంలో పాల్గొన్న రవీందర్



యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.15)జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలో నూతనంగా పోచంపల్లి బ్యాంకు ప్రారంభోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న తాటిపల్లి రవీందర్. ఈ సందర్భంగా వారిని బ్యాంకు చైర్మన్ తడక రమేష్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఖాతాదారులకు మంచి సేవన అందించాలని కోరారు. నూతనంగా ఏర్పాటు చేసిన పోచంపల్లి బ్యాంకు ను పట్టణ మరియు పరిసర జిల్లా ప్రాంతం ప్రజలు ఆదరించాలని వాటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే




కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 15

మెట్ పల్లి: కోరుట్ల పట్టణంలోని ఇస్తా హొటల్ల లో నిర్వహించిన ఇంజనీర్స్ డే ని ఇంజనీర్లు అందరూ ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఇంజనీరింగ్ డే గురించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న భారతదేశం జాతీయఇంజనీర్ల దినోత్స వాన్నిజరు పుకుంటుంది. ఇది ప్రముఖ సివిల్ ఇంజనీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తారనీ అన్నారు.

ఇంజనీరింగ్ డే విశేషాలు ఇంజినీర్లు దేశాభివృద్ధికి వెన్నెముకల్లా ఉండి, మౌలిక సదుపాయాలు, భవనాలు, డ్యామ్లు, బ్రిడ్జీలు, కంప్యూటర్లు, ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు ఆద్యులు అవుతున్నారనీ అన్నారు.

దేశంలోని విద్యాసంస్థలు, కళాశాలలు, ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారనీ వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో భార్గవి శర్మ, మహ్మద్ ఇర్ఫాన్ (అధ్యక్షుడు),మహ్మద్ నసీర్ ,మహ్మద్ ఇర్ఫాన్ .అజర్ ,మొహీద్, జాకీర్,రెహమాన్ యూజర్,జునైద్ తదితరులు పాల్గొన్నారు

## అఖిల పక్షం ఆధ్వర్యంలో కలెక్టర్ కి నివేదిక అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.15)జనసముద్రం న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కి కొండమడుగు చండిశ్వరి కాలనీ సర్వే నెంబర్ 756 యొక్క సమస్య పైన అఖిల పక్షం ఆధ్వర్యంలో కలెక్టర్ కి నివేదిక ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చింతల సుదర్శన్ రెడ్డి,భూషపాక మల్లేష్,కనకబోయిన రాజమల్లేష్,కడిగాళ్ల బాబు రావు, కడెం సాయిప్రసాద్,కురిమిండ్ల భాస్కర్,భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

## 30 సెప్టెంబర్ 2025 లోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి



- లేనిపక్షంలో . తాజా మాజీ సర్పంచ్ లకు బాధ్యతలు ఇవ్వాలి
- జాడి గంగాధర్ సర్పంచ్ ల ఫోరమ్ జన్నారం మండల అధ్యక్షులు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15

సెప్టెంబర్ 30 వరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలని లేని యెడల రాష్టంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటి ముందర నిరసన కార్యక్రమం చేపడతాము

ఎందుకంటే ఇంతటి దరిద్రపుగొట్టు పరిస్థితి ఇప్పటివరకు చూడనులేదు స్థానిక ప్రజాప్రతినిధుల పదవి కాలం తీరి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకపోవడం చాలా బాధకరమైన విషయం ఆశావహులలో నిరాశ నిస్పృహలకు లోనవుతూన్నారు కాబట్టి నిరసన నిరాహార దీక్ష కూడ చేయడం జరుగుతుంది

ఈ ప్రభుత్వానికి ఇంకా మూడు సంవత్సరముల గడువు ఇచ్చిన ఎన్నికలు నిర్వహించరు

బి సి రిజర్వేషన్ పేరుతో అధికార పార్టీ ఆడుతున్న ఆటలు అందరికి తెలిసేలా చేస్తాము

స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు లేకపోవుట వలన పారిశుధ్యం పడకేయడమే కాకుండా స్థానిక సమస్యలు కూడా తీవ్రమవుతున్నాయి

సంక్షేమం పేరు తో ఉచితాలు ప్రకటించుకుంటూ ప్రభుత్వ ఖజానా ఖాళీ చేస్తూ

ప్రభుత్వం వద్ద నిధులు లేవంటూ ఉద్యోగాలు ప్రకటన వేయకుండా నిరుద్యోగులను మోసంచేస్తూ స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు అగ్ర నాయకులు

ఉచితాలు ప్రకటించుకుంటూ ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే కాకుండా అప్పుల కుప్పలు చేస్తూ ప్రభుత్వ భూములను అమ్మేస్తున్నారురేపటినిగూర్చి ఆలోచన లేకుండా ప్రవర్తిస్తున్నారు

ఇట్టి వ్యవహారాలకు వ్యతిరేకంగా రాష్టం లో ప్రతి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన మరియు రిలే నిరాహారదీక్ష లు చేయుటకు తాజా మాజీ సర్పంచులు. సిద్ధంగా ఉన్నాము

# రైతుల దీక్షకు మద్దతు....మాజీ మంత్రి మల్లారెడ్డి





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.15)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపాలిటీలో రైతు రుణ మాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష కు సంఘీ భావం తెలిపిన మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి,మంద సంజీవరెడ్డి బిఆర్ఎస్ నాయుకులు మాజీ మున్సిపల్ చైర్మన్లు, బిఆర్ఎస్ పార్టీ మండల,మరియు మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి 22 నెలలు గడుస్తున్న ఘట్కేసర్ ఉమ్మడి మండల రైతులకు ఇప్పటివరకు రైతు రుణమాఫీ చేయడంలో విఫలమైందని మాజీ మంత్రి మల్లారెడ్డి మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాష్ట్ర మొత్తం అల్లా కొల్లోలం చేసుందని మల్లారెడ్డి అన్నారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లు పాలించి కేసీఆర్ తెలంగాణరాష్ట్రాన్నిఅన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. 22 నెలల నుండి ఘట్కేసర్ ఉమ్మడి మండలం రైతులు 1189 మంది రైతులు అధికారుల చుట్టూ తిరిగిన,మంత్రుల దగ్గరికి వెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు. చదువుకుంటున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ఇవడం లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం విఫలమైందన్నారు. ఘట్కేసర్ మండల రైతుల రుణమాఫీమరియు విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే ఇవ్వాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు.

## నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15

మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మహబూబాబాద్ మండలంలోని అనంతారం, బోడగుట్టతండా, ఏటిగడ్డతండా మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ డిటిఎఫ్ మహబూబాబాద్ & ఎస్టిఎఫ్ - హైదరాబాద్ టీంలు సంయుక్తంగా సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది

ఇట్టి దాడుల్లో (04) మంది ముద్దాయిలపై కేసులు నమోదు చేయడం జరిగింది, మరియు (22) లీటర్ల సారాయి స్వాధీనం చేసుకుని (800)లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయటం జరిగింది. తర్వాత ముద్దాయిలను తాసిల్దార్ ముందు బైండోవర్ చేయటం జరిగింది.

ఇట్టి దాడులలో ఎక్సైజ్ సీఐ లు జి .చిరంజీవి, సిహెచ్.నాగేశ్వర్‌రావు,జి. నాగయ్య, సిహెచ్ . నీరజ, ఎస్టిఎఫ్ ఇన్స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు మరియు ఎస్సై లు జి . చంద్రశేఖర్, ఐ. అశోక్ ఆర్ .కిరీటి, హెచ్ సి.మధు, శివదాస్,కానిస్టేబుళ్లు రాజు,వెంకటరమణ, శ్రీను, ఇబ్రహీం పాల్గొన్నారు.



# మానుకోట లో ప్రతీ వార్డు పరిశుభ్రంగా ఉండాలి..

- సీజనల్ వ్యాధులు ప్రబల్లెలకుండా జాగ్రత్తలు వహించాలి
- మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే మురళి నాయక్ ఫైర్..
- బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై ఎమ్మెల్యే మురళి నాయక్
- మున్సిపాలిటీలో పారిశుధ్యం పై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15**

మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సోమవారం మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో జరగబోయే బతుకమ్మ పండుగ ఏర్పాట్ల గురించి మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వీధిలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళా మణులకు బతుకమ్మ ప్రాంగణంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండాచూసుకోవాలనిఅధికారులకు ఆదేశించారు. అంతేకాకుండామహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని వేజెండ్ నాన్ వెజ్ కూరగాయల మార్కెట్ కి 90 లక్షల నిధులు మంజూరు చేయించిన ఇప్పటికీ పనులు అసంపూర్తిగా ఉన్నందున మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే మురళి నాయక్ ఫైర్ అయ్యారు వీలైనంత త్వరగా వాటి పనులు పూర్తి చేయాలని అంతే కాకుండా మున్సిపల్ పట్టణ కేంద్రంలో పారిశుధ్యం లోపిస్తుందని అధికారులు ఎవరైనా పారిశుధ్యం పనులపై పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీఈ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

# విద్య, వైద్యం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్.15**

మహబూబాబాద్, జిల్లా బయ్యారం మండలంలో విద్య, వైద్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం మండలం నామాలపాడు లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాటశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ పాటశాల యందు విద్యార్థుల కిచెన్ హాల్, డైనింగ్ హాల్, మ్యూజిక్ గది,తరగతి గదులను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి బోధనాంశాల పై వారి యొక్క సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే పద్దతిలో పాటాలు బోదించాలని, షెడ్యుల్ ప్రకారం సిలబస్ ను పూర్తి చేసి పాట్యంశాలపై విద్యార్థుల యొక్క సామర్థ్యాలను తెలుసుకోవాలని, విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు. మెనూ ప్రకారం పరిశుభ్రమమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని అన్నారు. పాటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.

అనంతరం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని జనరల్ మేల్, ఫిమేల్ వార్డులను, పిల్లల వార్డులను తనిఖీ చేసి అక్కడి పేషెంట్ల యొక్క వివరాలను, వారికి అందుతున్న వైద్యసేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని, ఆసుపత్రి కు వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వైద్యానికి సంబందించిన అన్ని సదుపాయాలని కల్పించాలని అన్నారు.

సీజనల్ వ్యాదులకుసంబందించిన మందులను ఎప్పటికప్పుడుఅందుబాటులోఉంచుకోవాలని అన్నారు.

ఇట్టి తనిఖీలలో కలెక్టర్ వెంట ఈ.ఎం.ఆర్.ఎస్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ జగదీశ్వర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలి,
## గ్రీవెన్స్ డే లో కలెక్టర్ కి వినతిపత్రం,



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర సెప్టెంబర్ 15**

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

ప్రకృతి సంపదను ధ్వసం చేస్తూ అక్రమంగా మైనింగ్ చేసే మట్టి మాఫియా ఆగడాలను అరికట్టి అట్టి వారిపై చర్యలు చేపట్టాలని గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వర రావు జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు నాయకుల తో కలిసి సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఎరుపాలెం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గల మట్టి గుట్టలను క్వారీ లు గా ఏర్పాటుచేసి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తూ

లక్షలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడు తూ దోచుకుంటున్న వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. వందలాది వాహనాల ద్వారా వాహన కెపాసిటీకి మించి అధిక లోడులతో మట్టిని తరలిస్తూ రోడ్లను సర్వనాశనం చేస్తున్నారు. తెలంగాణా లోని వివిధ ప్రాంతాలకు,ఆంధ్ర రాష్ట్రానికి పెద్ద ఎత్తున రేయి పగలు అనే తేడా లేకుండా గ్రావెల్ ను అధిక స్పీడుతో తరలిస్తూ ప్రజల ప్రాణాలకు భయభ్రాంతులు కల్పిస్తున్నారని స్థానిక ప్రజలకు దుమ్ము,ధూళి,ధ్వని వాయు కాలుష్యాలను వ్యాపింపజేస్తున్నారు. పొలాలలో పండే పంటలకు నష్టం కల్పిస్తూ దిగుబడి తగ్గే విధంగా వాహనాలను రవాణా చేస్తున్నారు. భవిష్యత్తు ప్రకృతి వైపరీత్యాలకు కారకులై ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ తవ్వకాల గురించి పలుమార్లు స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకుపోయినా ఎటువంటి చర్యలు చేపట్టకుండా వారికి సహకరిస్తున్నారు.కావున తమరు స్వయంగా సందర్శించి అక్రమ గ్రావెల్ తోలకాలను అరికట్ట గలరని,సంబంధిత శాఖల అధికారులతో తనిఖీ చేయించి చర్యలు చేపట్టగలరు. అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ కు పాల్పడ్డ వారి నుండి నష్ట పరిహారం రికవరీ చేయాలని అక్రమ మైనింగ్ పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

దీని పతులు,గనులు భూగర్భ శాఖ, పర్యావరణ శాఖ,విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ, ఆర్డీవో శాఖ, ఆర్టీవో శాఖలకు పంపినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమలో గొల్లపూడి పెద్దకోటేశ్వరావు, నల్లబోతుల హనుమంతరావు, నాగులవంచ వెంకట రామయ్య, తల్లపురెడ్డి సీతారమిరెడ్డి, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సెప్టెంబర్ 15:**



ఇటీవల కరీంనగర్ పట్టణంలో జరిగిన సౌత్ ఇండియాఓపెన్‌నేషనల్‌కరాటేఛాంపియన్ పోటీలలో గ్లోబల్‌శోటోకాన్ కరాటే డో ఇండియా హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ ప్రతిభ కనబరచి బహుమతులు సాధించారని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... కరాటే పోటీలలో అండర్ 12 లో ఎస్కే షాదుల్ల బాబా సిల్వర్ మెడల్, అండర్ 13 లో సిహెచ్ సాయి చరణ్ గోల్డ్ మెడల్, అండర్ 9లో ఎండి.అబ్దుల్ అమాన్ సిల్వర్ మెడల్, అండర్ 9 అమ్మాయిల విభాగంలో ఎండి తస్లీమ్ సిల్వర్ మెడల్, అండర్ 14 లో జున్ను కావ్య ,ఓ సన్నిహిత లు బ్రాంచ్ మెడల్స్ . అండర్ 14 లో గౌసియా ఫాతిమా. గోల్డ్ మెడల్ , అండర్ 7లోపి.వేదాంశీగోల్డ్ మెడల్ సాధించారని అన్నారు. కాగా బహుమతులు సాధించిన విద్యార్థులను టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొలిపాక సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు.. ఖలీద్ హుస్సేన్ లు అభినందించారు.

# ఆశ వర్కర్లకు పెండింగ్ బకాయిలను చెలించాలి -
## మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 15:**



మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మల్కాజిగిరి సర్కిల్ లోని ప్రజా వాని మరియు జి. హెచ్. ఎం. సి ప్రధాన కార్యాలయం లోని ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

ముఖ్యంగా గత సంవత్సరం చెప్పట్టిన సమగ్ర సర్వే లో పాల్గొన్న ఆశ వర్కర్లకు ఇప్పటి వరకు 10,000/- డబ్బు చెల్లించకపోవడం పై తీవ్ర నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది.

వెంటనే వారికీ బకాయిలు చెల్లించాలని డిప్యూటీ కమీషనర్ సుల్తానా గారిని మరియు ఎలక్షన్స్ సెల్ అడిషనల్ కమీషనర్ మగతయారు గారిని కోరగా, అందరి వివరాలు అధికారులు తీసుకోవడం జరిగింది.

అదే విధంగా పలు ప్రదేశాలు పార్కుల క్రింద అభివృధి చెయ్యాలని కోరామని కానీ టౌన్ ప్లానింగ్ వారి సహకారం లేకపోవడం వల్ల అభివృధి పనులు ఆగిపోయాయని అన్నారు.వెంటనే సంబంధిత శాఖలకు కావాల్సిన అనుమతులు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ వారిని కోరారు.

ఈ కార్యక్రమం లో సంజీవ్, సంతోష్, ఆశ వర్కర్లు హేమలత,వసంత, జయశ్రీ, సుల్తానా, లక్ష్మి మరియు పెద్ద ఎత్తున ప్రజలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ముష్టికుంట గ్రామానికి వీధి దీపాలు వితరణ



**బోనకల్, మధిర నియోజవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 15:**

మండలంలోని ముష్టికుంట గ్రామంలో సోమవారం విధులలో విధి దీపాలు వేయటం జరిగింది.

వీధి దీపముల కోసం ముష్టికుంట్ల గ్రామపంచాయతీలో దాత పిల్లలమర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీకి ఇచ్చిన 220 వీధి దీపాలను ( 12 వేల రూపాయలు) ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో వీధి దీపాల వితరణ ద్వారా గ్రామాలలో రాత్రిపూట రోడ్లపై కాంతిని అందించేందుకు ఏర్పాటు, వీధి దీపాలు వలన ప్రజలకు భద్రత కల్పించడంతో పాటు రాత్రిపూట గమనంసులభతరంచేయడం, ప్రమాదాలనునివారించడం, నేరాల నియంత్రణ, రాత్రిపూట సురక్షితమైన ప్రయాణం కోసం సహాయపడతాయి. ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయి. ఆధునిక ఎల్ఈడి దీపాలు తక్కువ శక్తి వినియోగంతో ఎక్కువ వెలుతురు ఇస్తాయి అన్నారు.

# బోనగిరిలో పోచంపల్లి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్
## ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం...





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 15:**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పోచంపల్లి కోపరేటివ్ అర్బన్ బ్యాంకు భువనగిరి పట్టణంలో నూతన శాఖను సోమవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి బ్యాంకు చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారతరాజేంద్రప్రసాద్, సీఈవో సీత శీను కమిటీ సభ్యులు కర్నాటి వెంకటసుబ్రహ్మణ్యం ఏలేటి హరిశంకర్, సూరపల్లి రమేష్, రాపోలువేణు,గుండు కావ్య, పల్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లా స్వామి, బిట్టు భాస్కరు మోక్తాల నరసింహ,

సమక్షంలో నూతన శాఖ బ్రాంచ్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోచంపల్లి ప్రతిష్టను ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉన్నటువంటి పోచంపల్లి అర్బన్ బ్యాంకు కూడా మంచి గుర్తింపు తీసుకొస్తున్న బ్యాంకు కమిటీ చైర్మన్ సభ్యులకు ప్రత్యేక అభినందించారు.

వినియోగదారులకు ఖాతా సేవలు నాణ్యమైన సేవలందించి మరింత ఉత్సాహంగా పనిచేయాలని అన్నారు.వినియోగదారులకురిజర్వ్‌బ్యాంక్ అనుగుణంగా అన్ని రకాల రుణాలు అందుబాటులోకి రావడంతో ప్రజలకుఅదిదగ్గర బ్యాంకు పెట్టడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్, బర్రె జాంగిర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్, పట్టణ పద్మశాల సంఘం అధ్యక్షుడు బింగి బిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన తుంబూరు దయాకర్ రెడ్డి, డా. కోట రాంబాబు





**బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, సెప్టెంబర్ 15:**

మండలం రావినూతల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్ తండ్రి ఇటీవలె అకాల మరణం పొందగా వారి దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా కోట రాంబాబు హాజరై వారి చిత్రపటానికి నివాళు లర్పించారు.

వారి మృతికి గల వివరాల అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో టిపిసి సభ్యులు ముమ్మినేని కృష్ణ, భూక్య సైదా నాయక్, భాగం నాగేశ్వరరావు, గొడుగు కృష్ణ, బంధం తిరుపతిరావు, గణపవరపు వెంకటేశ్వర్లు, అహరోన్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram